# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 201 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 29 - జూలై- 2025


## ప్రధాని మోదీని బీసీ కాదనడం సిగ్గుచేటు



## మహిళల చెస్ ప్రపంచకప్ విజేత దివ్య దేశ్‌ముఖ్..

ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ విజేత దివ్య దేశ్‌ముఖ్ విజేతగా నిలిచింది.

ఫైనల్ మ్యాచ్‌లో కోనేరు హంపిపై దివ్య దేశ్‌ముఖ్ విజయం సాధించింది.

ఫైనల్‌లో రెండుసార్లు డ్రాగా ముగిసిన తర్వాత టై బ్రేకర్‌లో దివ్య గెలుపు దక్కించుకుంది.




ఢిల్లి : ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ విజేతగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఈ రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కోనేరు హంపిపై మిగతా..2లో

## పాకిస్థాన్ కుట్రలను సాగనివ్వకూడదని వ్యాఖ్య

ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఎంపీ గౌరవ్ గొగోయ్ డిమాండ్

పహల్గామ్‌కు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో రాజ్‌నాథ్ సింగ్ చెప్పలేదన్న కాంగ్రెస్ ఎంపీ



ఢిల్లీ : ఆపరేషన్ సిందూర్‌పై అనేక సందేహాలున్నాయని, వాటిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ అన్నారు. లోక్‌సభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ కుట్రలను సాగనివ్వకూడదని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మిగతా..2లో

## ఆ నిధులు పక్కదారి పట్టించారు..



- ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని మంత్రి సీతక్క కోరారు.
- కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి..
- తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు.
- సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. మిగతా..2లో

## తెలంగాణలో 'క్యాస్ట్' పాలిటిక్స్ హీట్..

## కేటీఆర్, సీఎం రమేశ్ లకు కమ్మ నేత డెడ్ లైన్

- తనతో భేటీ అయిన సందర్భంగా కేటీఆర్ కమ్మ, రెడ్లను దారుణంగా తిట్టారని సంచలన ఆరోపణలు
- సీఎం రమేశ్, కేటీఆర్ కు కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ (కేజీఎఫ్) నుంచి డెడ్ లైన్ జారీ కావడం హాట్ టాపిక్ గా మారింది.
- నిజంగానే కేటీఆర్ మా సామాజిక వర్గంపై ఆ రకంగా ఆరోపణలు చేసి ఉంటే వెంటనే ఆధారాలు చూపించాలని డిమాండ్



తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బీఆర్ఎస్ విలీనం విషయంలో తనతో కేటీఆర్ చర్చలు జరిపారని ఆరోపించిన సీఎం రమేశ్.. తనతో భేటీ అయిన సందర్భంగా కేటీఆర్ కమ్మ, రెడ్లను దారుణంగా తిట్టారని సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్ లో డైలాగ్ వార్ మొదలైంది. కమ్మ సామాజిక వర్గం విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. మిగతా..2లో

## సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహార అందలేదన్న హరీశ్ రావు




- బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు
- పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి

## కాలేజీలు ఖాళీ' అంటూ ప్రచారం..

## మంత్రి లోకేష్ మాస్ వార్నింగ్

- కూటమి ప్రభుత్వంపై వైసీపీకి చెందిన మీడియా అసత్య కథనాలు వండి వారుస్తోంది.
- ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కాస్త ఘాటుగా స్పందించారు.



అమరావతి, జులై 28: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో ఈ రోజు కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. మిగతా..2లో

## సింగపూర్‌లో రెండో రోజు..

# సీఎం బిజీ బిజీ

- సిఎం చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు.
- ఆయన రెండో రోజు పర్యటన బిజీ బిజీగా కొనసాగుతోంది.
- ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన పర్యటన సాగుతోంది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కోస్తా తీరం అధికంగా ఉందన్న సంగతి అందరికి తెలిసిందే.
- రాష్ట్రంలో మరిన్ని పోర్టుల నిర్మించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.




అమరావతి, జులై 28: సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. రెండో రోజు పర్యటనలో భాగంగా టువాస్ పోర్టును సీఎం చంద్రబాబు నాయుడు బృందం సందర్శించింది. ఆ క్రమంలో పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథార్టీ రీజనల్ సీఈవో విన్సెంట్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.

## అపార్ట్‌మెంట్ల జీఎస్టీపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత




నెలవారీ మెయింటెనెన్స్ రూ.7,500 దాటితేనే జీఎస్టీ వర్తింపు

సంవత్సర టర్నోవర్ రూ.20 లక్షలు దాటిన అసోసియేషన్లకు మాత్రమే ఈ నిబంధన

జీఎస్టీ చెల్లించాల్సింది అసోసియేషన్లే...

ఫ్లాట్ల నివాసితులు కాదని స్పష్టీకరణ

రూ.7,500 లోపు ఛార్జీలుంటే జీఎస్టీ నుంచి పూర్తి మినహాయింపు

## 22 నిమిషాల్లో ఆపరేషన్

# సిందూర్ పూర్తి చేశాం

న్యూఢిల్లీ: భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా

పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు.




చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు.

## విజయవాడలో నీటి సరఫరాని ప్రధాని మోదీ

# అభినందించారు

- సీఎం చంద్రబాబు పర్యవేక్షణతో విజయవాడలో ఇటీవలే స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు దక్కించుకుందని మంత్రి నారాయణ తెలిపారు.
- సీఎం చంద్రబాబు కృషితో రాష్ట్రానికి అమృత్ పథకం ద్వారా కేంద్రం నిధులు కేటాయించిందని గుర్తుచేశారు.
- అమృత్ పథకం ద్వారా ఏపీవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో వచ్చే




మూడేళ్లలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

అమరావతి: విజయవాడలో నీటి సరఫరాను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించడం గర్వకారణమని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. నిన్నటి(ఆదివారం) మన్ కీ బాత్‌లో విజయవాడలో నీటి సరఫరాపై

## కాలేజీలు ఖాళీ' అంటూ ప్రచారం..

# మంత్రి లోకేష్ మాస్ వార్నింగ్

ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను లక్ష్యంగా చేసుకుని పెట్టుబడులు ఆకర్షించేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు పి. నారాయణ, నారా లోకేష్, టీజీ భరత్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఆ క్రమంలో ఈ ప్రతినిధి బృందం పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. జులై 31వ తేదీన ఈ పర్యటన ముగించుకుని సీఎం చంద్రబాబు బృందం స్వదేశానికి తిరిగి రానుంది. మరోవైపు గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి పట్టం కడుతూ ఆంధ్రప్రదేశ్ ఓటరు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పలు కుంభకోణాలను వెలికి తీసే ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం చేపట్టింది. అలాంటి వేళ.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని వైసీపీకి చెందిన మీడియా అసత్య కథనాలకు తెర తీసిందనే వాదన వినిపిస్తోంది.

## మహిళల చెస్ ప్రపంచకప్ విజేత

# దివ్య దేశ్‌ముఖ్.. కోనేరు హంపి ఓటమి..

దివ్య దేశ్‌ముఖ్ విజయం సాధించింది. ఈ విజయంతో 19 ఏళ్ల దివ్య భారతదేశానికి చెందిన ఎనభై ఎనిమిదో గ్రాండ్ మాస్టర్‌గా అవతరించింది. దివ్య దేశ్‌ముఖ్, కోనేరు హంపి మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జరిగిన తొలి ర్యాపిడ్ ట్రై బ్రేకర్ డ్రాగా ముగిసింది. అయితే ఆ తర్వాత రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో కోనేరు హంపిపై దివ్య గెలుపొందింది. 2025 ఫిడే మహిళల ప్రపంచకప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా దివ్య నిలిచింది. చివరకు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో దివ్యకు 1.5 పాయింట్లు లభించగా, కోనేరు హంపికి 0.5 పాయింట్లు వచ్చాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో దివ్యకు హంపీ గట్టి పోటీనిచ్చింది. దీంతో ఫలితం ట్రైబ్రేకర్‌కు చేరింది. సోమవారం దూకుడుగా ఆడిన దివ్య టోర్నీ విజేతగా నిలిచి గ్రాండ్ మాస్టర్ హోదాను దక్కించుకుంది. నాగ్‌పూర్‌కు చెందిన 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ సీనియర్ విభాగంలో చాలా తక్కువ టోర్నీలు మాత్రమే ఆడింది. కోనేరు హంపితో పోల్చుకుంటే దివ్య అనుభవం చాలా తక్కువ. ఈ టోర్నీకి ముందు ఆమెకు గ్రాండ్ మాస్టర్ హోదా కూడా లేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందిన దివ్య.. 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. అలాగే ఒలింపియాడ్‌లో మూడు స్వర్ణ పతకాలను కూడా అందుకుంది. తాజా ప్రపంచకప్‌లో తనకంటే మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక, జు జినర్ వంటి ప్రతిభావంతులను ఓడించి అందర్నీ ఆకట్టుకుంది.

## విజయవాడలో నీటి సరఫరాని

# ప్రధాని మోదీ అభినందించారు

ప్రధాని ప్రశంసలు కురిపించారని చెప్పుకొచ్చారు. విజయవాడలో నీటి నిర్వహణ చాలా బాగుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇతర అధికారులు, సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఇవాళ(సోమవారం) మంత్రి నారాయణ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వ అభివృద్ధికి నిదర్శనమని మంత్రి నారాయణ ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు పర్యవేక్షణతో విజయవాడలో ఇటీవలే స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు దక్కించుకుందని తెలిపారు. విజయవాడ కార్పొరేషన్‌లో ప్రతి రోజూ 16 లక్షల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొండప్రాంతాల్లో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా చేస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబు కృషితో రాష్ట్రానికి అమృత్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. అమృత్ పథకం ద్వారా ఏపీవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో వచ్చే మూడేళ్లలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఆ నిధులు పక్కదారి పట్టించారు..

హైదరాబాద్: గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో ఇవాళ(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క. అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు

# పరిహార అందలేదన్న హరీశ్ రావు

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

## పాకిస్థాన్ కుట్రలను

# సాగనివ్వకూడదని వ్యాఖ్య

అనేక విషయాలు చెప్పారని, కానీ పహల్గామ్‌కు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో మాత్రం చెప్పలేదని వ్యాఖ్యానించారు. పహల్గామ్ వరకు ఉగ్రవాదులు వచ్చి ఎలా దాడి చేయగలిగిందో రాజ్‌నాథ్ చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రయోజనాల కోసం ప్రతిపక్షంగా తాము కొన్ని ప్రశ్నలు వేస్తామని, వాటికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన కోరారు. భారతీయులంతా ఏకతాటిపై ఉండి పాకిస్థాన్ దురుద్దేశాలను సాగనివ్వకూడదని అన్నారు. ఉగ్రవాదులు పారిపోయేలా చేశారా లేదా అనే దానిపై కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో చనిపోయిన వ్యక్తి భార్య తన ఆవేదన వ్యక్తం చేస్తూ, తన భర్త మృతదేహంపై రాజకీయాలు జరగవద్దని కోరుకున్నారని గుర్తు చేశారు. మన సమాజం విభేదాలతో విచ్ఛిన్నం కావాలని పాకిస్థాన్ కోరుకుంటోందని, ఈ విషయంలో ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని రాహుల్ గాంధీ కూడా చెప్పారని ఆయన వెల్లడించారు. పాకిస్థాన్‌కు తప్పకుండా బుద్ధి చెప్పాలని అన్నారు. మారణకాండకు పాల్పడిన తర్వాత ఉగ్రవాదులు కొందరి సహకారంతో పరారయ్యారని గౌరవ్ గొగోయ్ అన్నారు. ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చిన వారి గురించి ప్రభుత్వం వద్ద సమాధానం లేదని ఆయన అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత జమ్ముకశ్మీర్ ప్రశాంతంగా మారిందని చెప్పినప్పటికీ, ఇంతలోనే ఈ దారుణం చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు.

## జస్టిస్? యశ్వంత్ వర్మ?పై ప్రశ్నల వర్షం కురిపించిన సుప్రీం కోర్టు

### త్రిసభ్య కమిటీ ముందు ఎందుకు హాజరయ్యారని ప్రశ్న- దొరికిన నగదు ఆయనదేనని గ్యారంటీ ఏంటన్న సిబల్?



ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన కేసులో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటిషన్?పై సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు సంధించింది. త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్? చేస్తూ యశ్వంత్? వర్మ సుప్రీంలో పిటిషన్? వేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసీలతో కూడిన ధర్మాసనం పలు ప్రశ్నలను సంధించింది. విచారణ పూర్తై నివేదిక విడుదలయ్యే వరకు జస్టిస్ వర్మ ఎందుకు వేచి ఉన్నారని ధర్మాసనం ప్రశ్నించింది. కమిటీ నియామకం జరిగినపుడు సుప్రీంకోర్టుకు ఎందుకు రాలేదని అడిగింది. అలాగే విచారణ కమిటీ ముందు ఎందుకు హాజరయ్యారని కూడా ప్రశ్నించింది. సుప్రీంకోర్టు వెబ్ సైట్?లో ఉంచిన వీడియోను తొలగించాలని ఆశ్రయించారా అంటూ వర్మ తరఫున న్యాయవాది కపిల్ సిబల్?ను ధర్మాసనం నిలదీసింది.

'నివేదిక సరైంది కాదా'

అయితే, నగదు ఎవరిదో తెలుసుకునేందుకే జస్టిస్ వర్మ విచారణకు హాజరైనట్లు న్యాయవాది కపిల్? సిబల్ ధర్మాసనానికి సమాధానమిచ్చారు. జస్టిస్? వర్మ ఇంట్లో దొరికిన నగదు ఆయనదే అని ఎలా చెప్తారని సిబల్? అడిగారు. పోలీస్ సిబ్బంది అంతా అక్కడ ఉండగా నగదు దొరికిందని ధర్మాసనం పేర్కొంది.

# సింగపూర్‌లో రెండో రోజు.. సీఎం బిజీ బిజీ

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆసియాలోనే రెండో అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్ట్‌గా టువాస్ పోర్టును నిర్మిస్తున్నట్లు సీఎం చంద్రబాబుకు సింగపూర్ అథార్టీ అధికారులు వివరించారు. అనంతరం ఆ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను సీఎం చంద్రబాబుతోపాటు ప్రతినిధి బృందం పరిశీలించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కోస్తా తీరం అధికంగా ఉందన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మరిన్ని పోర్టుల నిర్మించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ఈ పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీ వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో టువాస్ పోర్టును సీఎం చంద్రబాబుతోపాటు ఆయన ప్రతినిధి బృందం సందర్శించింది. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దాలని భావిస్తున్న నేపథ్యంలో టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంత వరకు ఉపయోగపడతాయనే అంశంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితోపాటు ఆయన ప్రతినిధి బృందం అధ్యయనం చేస్తుంది. ఈ సందర్భంగా ఈ పోర్టు ఆధారిత పరిశ్రమలు, కార్యాకలాపాలు నిర్వహణపై టువాస్ పోర్టు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.




రాష్ట్రంలోని పోర్టులను.. సింగపూర్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే అవకాశాలపై ఆ దేశ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు ఆయన ప్రతినిధి బృందం సమాలోచనలు జరుపుతోంది. ఈ టువాస్ పోర్టును సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పి. నారాయణ, టీజీ భరత్‌తోపాటు పలువురు అధికారులు సందర్శించారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు కానున్నారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు నాయుడు సోదాహరణగా వివరించనున్నారు. అందులో భాగంగా వారిని ఏపీకి ఆహ్వానించనున్నారు. ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు విదేశీ పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించనున్నారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించనున్నారు. సింగపూర్‌లో నిర్వహించే రోడ్ షోకు ఆయన హాజరవుతారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.

# అపార్ట్‌మెంట్ల జీఎస్టీపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత

మొదటి పేజి తరువాయి

దేశవ్యాప్తంగా అపార్ట్‌మెంట్లలో నివసించే లక్షలాది మందికి, వాటి సంక్షేమ సంఘాలకు జీఎస్టీ విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్పష్టత ఇచ్చింది. అపార్ట్‌మెంట్ నిర్వహణ (మెయింటెనెన్స్) ఛార్జీలపై జీఎస్టీ విధింపునకు సంబంధించిన గందరగోళానికి తెరదించుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం నాడు లోక్‌సభలో కీలక వివరాలు వెల్లడించారు. నెలవారీ మెయింటెనెన్స్ ఛార్జీ ప్రతి సభ్యుడికి రూ.7,500 దాటినప్పుడు మాత్రమే జీఎస్టీ వర్తిస్తుందని ఆమె తేల్చిచెప్పారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, జీఎస్టీ నిబంధనలను మంత్రి వివరించారు. ఏ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అయినా రెండు పరిధులు దాటినప్పుడే జీఎస్టీ పరిధిలోకి వస్తుందని తెలిపారు. మొదటిది, అసోసియేషన్ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షలు దాటాలి (ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాల్లో ఇది రూ.10



లక్షలు). రెండవది, సభ్యుల నుంచి వసూలు చేసే నెలవారీ నిర్వహణ ఛార్జీ రూ.7,500 కంటే ఎక్కువగా ఉండాలి. ఈ రెండు నిబంధనలు వర్తించినప్పుడే ఆ అసోసియేషన్ 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ జీఎస్టీ భారం ఫ్లాట్లలో నివసించే వారిపై నేరుగా పడదని మంత్రి హామీ ఇచ్చారు. జీఎస్టీని చెల్లించాల్సిన బాధ్యత పూర్తిగా అపార్ట్‌మెంట్ అసోసియేషన్లదేనని, ఎందుకంటే అవే సేవలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. "నివాసితులు చెల్లించే నెలవారీ మెయింటెనెన్స్ ఎంత ఉన్నప్పటికీ, వారిపై జీఎస్టీకి సంబంధించి ఎలాంటి నిబంధనలు లేవు" అని ఆమె తన సమాధానంలో పేర్కొన్నారు. గతంలో ఈ మినహాయింపు పరిమితి రూ.5,000గా ఉండేదని, 2018 జనవరి 18న జరిగిన 25వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సిఫార్సుల మేరకు దానిని రూ.7,500కు పెంచినట్లు మంత్రి గుర్తుచేశారు. ఒకవేళ బకాయిపడ్డ పన్నును నిర్ణీత గడువులోగా చెల్లిస్తే, జరిమానా లేకుండా లేదా తక్కువ జరిమానాతో చెల్లించే వెసులుబాటు కూడా కల్పించినట్లు తెలిపారు. జీఎస్టీపై అవగాహన కల్పించేందుకు వర్క్‌షాప్‌లు, ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జీఎస్టీ స్టేటస్ కోసం అసోసియేషన్లు తమ నివాసితుల నుంచి ఎలాంటి అధికారిక లేఖలు తీసుకోవాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.

# 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం: రాజ్‌నాథ్

మొదటి పేజి తరువాయి

ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. 2025 మే 10వ తేదీని మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను




విఫలం చేశాయని అన్నారు.

### పాక్ ఓటమిని అంగీకరించింది

పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

### ఎలాంటి ఒత్తిడి లేదు

ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు.

### విమానాల కూల్చివేతపై..

ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమాధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో 'క్యాస్ట్' పాలిటిక్స్ హీట్.. కేటీఆర్, సీఎం రమేశ్ లకు కమ్మ నేత డెడ్ లైన్

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో సీఎం రమేశ్, కేటీఆర్ కు కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ (కేజీఎఫ్) నుంచి డెడ్ లైన్ జారీ కావడం హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే వివిధ అంశాలపై రాష్ట్రంలో పొలిటికల్ వేడి కొనసాగుతుండగా తాజాగా కమ్మ సామాజిక వర్గం విషయంలో 'క్యాస్ట్' పాలిటిక్స్ మరింత రాజకీయాన్ని మరింత రంజుగా మారుస్తోంది.

### హైడ్రాకు రూ. 25 కోట్లు కేటాయించిన సర్కార్

### సాయంత్రం వరకు డెడ్ లైన్:

తాజాగా ఓ మీడియాతో మాట్లాడిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్ సీఎం రమేశ్, కేటీఆర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఇద్దరు నేతలు నిష్కారణంగా మా సామాజిక వర్గంపై నిందలు వేసి మా పట్ల అన్యాయంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో ఈ ఇద్దరు నేతలకు ఈ సాయంత్రం వరకు గడువు ఇస్తామని హెచ్చరించారు. సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఈ సాయంత్రం లోగా స్పందించాలని లేకపోతే మా కమ్మ నేతలను ఆయన తిట్టినట్టే భావిస్తామన్నారు. ఇక ప్రెస్ మీట్ లో కమ్మ ప్రజలపై అసభ్యకర పదాలను పదే పదే మాట్లాడుతూ మమ్మల్ని అవమానించారని, నిజంగానే కేటీఆర్ మా సామాజిక వర్గంపై ఆ రకంగా ఆరోపణలు చేసి ఉంటే వెంటనే ఆధారాలు చూయించాలని డిమాండ్ చేశారు. ఈ సాయంత్రం లోగా ఈ ఇద్దరు నేతలు స్పందించకపోతే వచ్చే ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గం సత్తా ఏమిటో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చూపిస్తామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎం రమేశ్ లబ్ధిపొందారు. ఇప్పుడు కమ్మ సామాజిక వర్గాన్ని మధ్యలోకి తీసుకొచ్చి మాట్లాడటం సరికాదన్నారు. కేటీఆర్ మరో సామాజికవర్గాన్ని కూడా కించపరిచేలా మాట్లాడారు అని చెప్పిన సీఎం రమేశ్ కమ్మ సామాజిక వర్గం విషయంలో మాత్రం కేటీఆర్ ఏ పదజాలంతో తిట్టారో మీడియాలో పదే పదే చెప్పడాన్ని ఖండిస్తున్నానన్నారు.

### 'దేశం గర్వపడే సమయం'.. దివ్య దేశ్‌ముఖ్‌కు

### బండి సంజయ్ శుభాకాంక్షలు

### సీఎం రమేశ్ పై బీఆర్ఎస్ ఫైర్:

బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు




మండిపడ్డారు. సీఎం రమేశ్ మాటలను నమ్మేందుకు ఎవరూ చెవిలో పూలు పెట్టుకోలేదని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఎన్టీఆర్ తర్వాత కమ్మ సామాజిక వర్గానికి అంత ప్రాధాన్యత ఇచ్చింది కేసీఆరే నని కేసీఆర్ కు ఏ కులం పట్ల ద్వేషం లేదన్నారు. కమ్మ సామాజిక వర్గం నుంచి ఏడుగురు నాయకులకు అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. సీం రమేశ్ కమ్మల మధ్య తగువు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బీజేపీతో మాట్లాడాలనుకుంటే కేసీఆర్ డైరెక్ట్ గా మాట్లాడతారు కానీ మధ్యలో సీఎం రమేశ్ ఎవరు అని ప్రశ్నించారు. బీజేపీ వాళ్లు సీఎం రమేశ్ ను రాజకీయ విషయాల్లో నమ్మరన్నారు.

# రోజుకు 10వేలు కాదు, ఇన్ని వేల అడుగులు నడిచినా మంచిదేనట!

### రోజుకు 7 వేల అడుగులతో ఆరోగ్యం - క్యాన్సర్, డయాబెటిస్ ముప్పు దూరం!

'నడక నాలుగు విధాల మేలు' అని పెద్దలు చెబుతుంటారు. కానీ, ప్రస్తుతం బిజీ షెడ్యూళ్లు, ఒత్తిళ్ల మధ్య ఆరోగ్యంపై శ్రద్ధ, కేటాయించే సమయం రెండూ తగ్గిపోతున్నాయి. జిమ్?లు, యోగాల సంగతి పక్కన పెట్టిన, నడక, చిన్నపాటి వ్యాయామాలకూ దూరమవుతున్న వారు చాలా మందే ఉన్నారు. దీంతో ఒబెసిటీ, డయాబెటిస్, పీసీఓఎస్ వంటి పలు రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. అందుకే క్రమం తప్పకుండా వాకింగ్? చేయాలని నిపుణులు చెబుతుంటారు. అయితే సాధారణంగా రోజుకు 10 వేల అడుగులు నడవాలనేది చాలా మంది నిపుణులు చెప్పే మాట. కానీ రోజుకు 7 వేల అడుగులు నడిచినా మరణముప్పు తగ్గడంతో పాటు మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఓ నివేదికలో వెల్లడైంది. ఆ నివేదిక ఏంటి? ఇలా నడిస్తే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం! ఈ రోజుల్లో జీవనశైలి మార్పులు, అధిక పని గంటలు, ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుపోతుంది. ఈ నేపథ్యంలో రోజుకు 7 వేల అడుగులు నడవడంతో మరణ ముప్పు 47 శాతం తగ్గుతుందని లాన్సెట్ అనే జర్నల్ ఓ నివేదికలో పేర్కొంది. అంతేకాకుండా మతిమరుపు, కుంగుబాటు తగ్గుతాయని వెల్లడించింది. 2014-25 మధ్య (11 ఏళ్లలో) నిర్వహించిన 88 అధ్యయనాల విశ్లేషణ ఆధారంగా ఈ నివేదికను ప్రచురించింది. ప్రపంచవ్యాప్తంగా 1.6



లక్షల మంది వయోజనులు ఈ సర్వేల్లో పాల్గొన్నట్లు లాన్సెట్ రిపోర్ట్?లో వెల్లడించింది. ఆస్ట్రేలియా, బ్రిటన్, స్పెయిన్, సిడ్నీ, నార్వే యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం చేసినట్లు తెలిపింది.

సంతానం" - పిల్లల్లో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా? - నిపుణులు ఏం చెప్తున్నారో తెలుసా?

ప్రకారం, 7000 అడుగులు నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు :

అకాల మరణాల ముప్పు తగ్గుతుంది : రోజుకు కేవలం 2 వేల అడుగులు నడిచేవారితో పోలిస్తే, 7 వేల అడుగులు నడిచే వారికి అకాల మరణాల ప్రమాదం 47 శాతం వరకు తగ్గుతుందని నివేదిక స్పష్టం చేసింది. గుండె సంబంధిత వ్యాధులు : శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాల్లో గుండె ఒకటి. ఇది ఆరోగ్యంగా ఉండటం మన మొత్తం ఆరోగ్యానికి చాలా అవసరమని నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలో రోజుకీ 7000 అడుగులు నడవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం 25 శాతం వరకు తగ్గుతుందని లాన్సెట్ నివేదికలో పేర్కొంది. క్యాన్సర్ ముప్పు : ప్రస్తుతం చిన్నా పెద్దా తేడా లేకుండా చాలా మందిని క్యాన్సర్ మహమ్మారి వేధిస్తోంది. అయితే రోజుకు 7 వేల అడుగులు నడిచే వారిలో క్యాన్సర్ వచ్చే అవకాశం 6 శాతం, క్యాన్సర్ మరణాల ముప్పు 37 శాతం వరకు తగ్గుతుందని వెల్లడైంది. మతిమరుపు : మతిమరుపు అనేది వయస్సుతో పాటు వచ్చే సాధారణ సమస్య. రోజు 7 వేల అడుగులు నడిస్తే డిమెన్షియా వచ్చే ముప్పు 38 శాతం మేర తగ్గుతుందట. ఇక డిప్రెషన్ వచ్చే అవకాశం 22 శాతం తగ్గుతుందని లాన్సెట్? వెల్లడించింది. టైప్ 2 డయాబెటిస్ : ఇటీవల కాలంలో ఎక్కువ మందిని వేధిస్తున్న సమస్యల్లో టైప్ 2 డయాబెటిస్ ఒకటి. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలను తెచ్చిపెడుతుంది. ఈ క్రమంలో రోజూ 7 వేల అడుగులు నడిచే వారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముప్పు 14 శాతం మేర తగ్గుతుందని లాన్సెట్ జర్నల్? ప్రచురించింది. శారీరక సామర్థ్యం మెరుగుపడుతుంది : కండరాల బలం, సమన్వయం మెరుగుపడటం వల్ల కిందపడే ప్రమాదం కూడా తగ్గుతుందని వివరించింది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# సంపాదకీయం

## నవీన జాను తెనుగు కవి

ప్రపంచీకరణ పెను దుమారం నుంచి కాపాడుకునే రక్షణ కవచాలు దేశీ రచనలు. దేశీయతలో భాగమైన జాను తెనుగుదనం జాతికి జవమూ జీవమూ. దేశీ కవిత్వం దేశీ రక్తమాంసాలతో నిర్మాణమవుతుంది. సామాన్యంగా ఉంటూ నైసర్గిక స్వభావంతో అలరారుతుంది. వస్తువులో రూపంలో భావంలో ప్రకటనలో స్థల కాలాలను ప్రతిబింబిస్తుంది. 'ఎవరిబిడ్డ! ఇది' అంటే, 'ఇది తెలుగువాడి బిడ్డ' అని గర్వంగా చెప్పుకునేటట్టుగా ఉంటుంది. ఈ బాటలో తెలుగు సాహిత్యంలో పాల్కురికి బాటకు ఆధునిక కొనసాగింపు అన్నవరం దేవేందర్. ప్రాచీనకాలంలో "జాను తెనుగు విశేషము ప్రసన్నతకు" అన్న మాటలకూ, "సరళముగాగ భావములు జాను తెనుగున ఇంపు పెంపుతో" అన్న భావనకూ అక్షర సాక్ష్యం నేటి అన్నవరం దేవేందర్ కవిత్వం. దేవేందర్ ఎనభయ్యవ దశకంలో 'జీవగడ్డ', 'ప్రతిపక్షం', 'అన్న', 'ఆంధ్ర జ్యోతి' మొదలైన పత్రికల్లో తెలంగాణ నుడికారంతో ప్రత్యేక శీర్షికలు నిర్వహించాడు. అప్పటి కల్లోల తెలంగాణ విప్లవ అలజడులను అధ్యయనం చేశాడు. తన ప్రాంతమైన హుస్నాబాద్ సాయుధ పోరాట కాలపు మొదటి ఎన్‌కౌంటర్‌కు, ఆసియాలోనే అతిపెద్ద స్తూప నిర్మాణానికి నిలువెత్తు సాక్ష్యం. తొంభయ్యవ దశకంలోనే ప్రాంతీయ ఆధిపత్యపు అణచివేత తీవ్రమైంది. అస్తిత్వ ఉద్యమాలు, ప్రపంచీకరణ ప్రభావాలు పురుడుపోసుకున్నాయి. హుస్నాబాద్‌లో రిక్కల సహదేవరెడ్డి మొదలైన వారితో కలిసి 1986లో 'నూతన సాహితి' స్థాపకులలో దేవేందర్ ఒకడుగా ఉన్నాడు. 'సిమాంట' పేరుతో ప్రాంతీయ కవితా సంకలనం వెలువరించాడు. 1993లో దళిత బహుజన సోయితో మొదలైన 'దళిత రచయితలు కవులు మేధావుల ఐక్య వేదిక' (దరకమే) కార్యశాల నిర్వహణలో పాలుపంచుకున్నాడు. ఈ స్థల కాలాల మీదుగా అన్నవరం దేవేందర్ విప్లవ భావజాలం, ప్రాంతీయ భాషా సంస్కృతుల పట్ల మమకారం, దళిత బహుజన అస్తిత్వ ప్రకటన, ప్రపంచీకరణ వ్యతిరేక దృక్పథంతో 'తొవ్వ', 'నడక' సంపుటాలతో కవిగా బయలుదేరాడు. ప్రపంచీకరణతో కుదేలైన పల్లెల ముఖచిత్రాన్ని 'మంకమ్మ తోట లేబర్ అడ్డా'గా ముద్రించాడు. 'బుడ్డ పర్కలు' నానీల సంపుటిలో కుల మత ఆధిపత్య దురహంకారాల మీద నిప్పు కణికలు విసిరాడు. 2001లో పురుడు పోసుకున్న 'తెలంగాణ రచయితల వేదిక' వ్యవస్థాపక సభ్యుడిగా ఉండి, ఆ వేదిక నుంచి వెలువడిన త్రైమాసిక పత్రిక 'సోయి'లో విస్తృతంగా భావజాల వ్యాప్తికి పాదులు వేశాడు. 'బొడ్డుమల్లె చెట్టు', 'పొద్దు పొడుపు', 'పొక్కిలి వాకిళ్ల పులకరింత' పుస్తకాల్లో తెలంగాణోద్యమ చైతన్యాన్ని కవితా ప్రవాహం చేశాడు. నాటి నుండి నేటి వరకు నాలుగు దశాబ్దాలుగా విరామం లేకుండా కవిత్వం రాస్తున్నాడు. అన్నవరం కవిత్వం భాషలో భావంలో ఈ కాలపు కవులందరికన్నా భిన్నమైనది. అది వర్తమాన చరిత్రను, తెలంగాణ సాంస్కృతికతను ప్రజల భాషలో ప్రకటిస్తుంది. జాతీయత దేశీయత అతని నుడికారంలో వ్యక్తమవుతుంది. సాధారణంగా వచన రచనల్లోనే సామెతలు, జాతీయాలు, పలుకుబడులు, కాకువు వంటి వాటిని ఎక్కువగా ప్రయోగిస్తుంటారు. అన్నవరం కవిత్వంలో అచ్చమైన దేశీయతా జాను తెనుగు లక్షణాలను పుణికిపుచ్చుకున్న జీవద్భాషా పరిమళాలు వీస్తాయి. వస్తువు విషయంలో స్థానీయతకు ప్రాధాన్యతను ఇచ్చినా ఇతర అంశాలను కవిత్వం చేసేటప్పుడు దాన్ని కూడా స్థానిక వేషభాషలతో రాణింపజేస్తాడు. భావ స్ఫూర్తి కోసం వినూత్న పదబంధాలను రూపొందించడం పాఠకుడిని ఆశ్చర్య చకితుణ్ణి చేస్తుంది. నిత్య జీవితంలో దర్శించే సామాన్య వస్తువులను ఒక జెన్ తాత్వికునిలా కొత్తగా పరిచయం చేస్తాడు అన్నవరం. జీవితంలోని వివిధ సందర్భాల్లోని సున్నిత భావ స్పందనలను కవిత్వంలోకి తీసుకువచ్చి తన కవితా ప్రయాణాన్ని కొత్త దారుల్లో నడిపిస్తాడు. అలంకరణ సామాగ్రి అంతా పల్లె నేపథ్యం నుంచి దృశ్యమానం చేస్తుంది. నేను కవిత్వాన్ని పదిలంగా అల్లుతాను" %-% అంటూ ఉత్పత్తి కులాల సృజన మూలమే తన కవితకు ఆయువుపట్టని స్పష్టంగా ప్రకటించాడు. "ఎల్లలు ఎన్ని దాటినా, నా మట్టి వాసనే నాకు పులకరింత, నా ప్రాదేశికత ముందు, ప్రపంచీకరణ గుడ్డ పేలిక, విస్తరిస్తున్న విశ్వీకరణకు, ప్రాంతీయాత్మే ప్రతిఘటన" అన్నప్పుడు అన్నవరం కవితలోని సూటిదనం మనల్ని ఆకట్టుకుంటుంది. "కోల్గేట్ యాప పుల్లను నమిలి మింగింది, రెక్సోనా గట్టి పిండిని ఎండగట్టింది, విమ్ బార్‌తో తౌడు కొట్టుకపోయింది, క్లినిక్ ప్లస్‌ల కుంకుడు కాయ మునిగింది" అన్న పాదాలలో ప్రపంచీకరణ ప్రభావాన్ని ప్రాంతీయ క్రియా పదాలతో స్పష్ట పరచడం అన్నవరం సరళాభివ్యక్తికి మచ్చు తునక. ప్రపంచీకరణతో పట్నం బాట పట్టిన రైతు కూలీల దీన స్థితిని "మంకమ్మ తోట లేబర్ అడ్డా మీద, బక్క చిక్కిన దేహాలన్నీ, లొట్టబోయిన కండ్లతో చూస్తున్నాయి" అన్న దృశ్యంతో కరుణ రసాత్మకంగా మనస్సులో ముద్రించాడు. "దొడ్డు దొడ్డు నిఘంటువులు ఓరకు పెట్టి, ప్రబంధాలన్నీ కాసేపు తనబ్బిల దాసుకోండ్రి, ఏరుకోండ్రి ఏరుకోండ్రి, నిఘంటువుల కెక్కని నిఖార్సయిన పదాలు, తేట తేట పదాలు సామెతల సౌరభాలు" అని ఒక పల్లెటూరి గొంతుతో పలకడం అన్నవరం కవిత ప్రత్యేకత. పదాలను పునరావృత్తి చేసి దీప్తిమంతం చేయడం, మనస్సులో స్థిరమయ్యేట్టు చెయ్యడం అన్నవరం కవిత్వంలో కనిపిస్తుంది.


# వాదం అనువాదం



స్వతంత్ర రచయితా, అనువాదకుడా ఎవరు గొప్ప అని ప్రశ్నిస్తేబీ ఎవరైనా స్వతంత్ర రచయితే నంటారు, రచయిత లేకుండా అనువాదకుడు ఉండనే ఉండడు కనుక ఎప్పుడైనా స్వతంత్ర రచయితదే ప్రథమ స్థానం. 'అనువాద' మనడంలోనే ఆ సూచన ఉంది. 'ఒకరు చెప్పిన దానిని వేరొక భాషలో తిరిగి చెప్పడ'మని ఆ మాటకు వ్యుత్పత్త్యర్థం. క్రియలో చూస్తే, అనువాదకుడు స్వతంత్ర రచయితకు సమవుజ్జీ అనే కాక, కొన్ని విషయాల్లో అతణ్ణి మించగలడని కూడా అనిపిస్తుంది. అయినాసరే, మూల రచనను అందించిన స్వతంత్ర రచయితదే ప్రథమ స్థానమూ, అనువాదకుడిది ద్వితీయస్థానమేనంటారాబీ అనువాదకుడిది మరీ తక్కువ స్థానమేమీ కాదని గుర్తిస్తే చాలు! స్వతంత్ర రచనా, అనువాదమూ సృష్టీ, పునఃసృష్టి లాంటివి. సృష్టి గొప్పదా, పునఃసృష్టి గొప్పదా అంటేబీ దేని గొప్ప, దేని కష్టాలు, దేని సౌలభ్యాలు దానికే ఉన్నాయి. సృష్టిలో సృజనశక్తి కీలకమవుతుంది కనుక ఆ మేరకు దాని స్థానం దానిదే, ఎంతైనా అనువాదం అనుసృజన మాత్రమే. అయితే సృష్టిలో ఉన్న ఒక సౌలభ్యమేమిటంటే, అది ఇంకొకదాన్ని అనుసరించాల్సిన అవసరం లేదు కనుక, ఏది ఎలా ఉండాలో, ఎంతవరకు ఉండాలో నిర్ణయించుకునే అపరిమిత స్వేచ్ఛ దాని కుంటుంది. అనువాదకునికి లేనిదదేబీ మూలరచన విధించిన హద్దులకు లోబడే తన అనుకృతిని తీర్చి ఒప్పించి మెప్పించవలసిందే. ఆ కోణంలో, అనువాదమనేది నెత్తిమీద కలశాలను పెట్టుకుని, పళ్ళెం అంచుల మీద చేసే నృత్య విశేషం లాంటిదైతే, మూలరచన నిర్నిబంధ, స్వేచ్ఛానర్తనం. అనువాదమంటే ఒక భాష నుంచి ఇంకొక భాషలోకి తేవడమే కదా అనుకుంటాంబీ అందుకూ కొంత నేర్పూ, శ్రమా అవసరమే కానీ, ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ దానిని మరింత సులభ తరం చేసిందని కూడా అనుకుంటున్నాం. అయితే, అనువాదమంటే కేవలం భాషానువాదమే కాదన్న సంగతి అనువాదంలోకి తలదూర్చితేనే అర్థమవుతుంది. భాషానువాదం పైకి కనిపించే తొలిమెట్టు మాత్రమేబీ దానికి పైన కనిపించని మెట్లు చాలా ఉంటాయి. వాటిని కూడా మనోనేత్రంతో దర్శించి వాటి మీదుగా తన అనుకృతిని చివరి మెట్టు దాకా ఒడుపుగా నడిపించి మూలాన్ని మరిపించడంలోనే అనువాదకుడి ప్రతిభ పండుతుంది. అంటే, అతను భాషనే కాక మూలరచయిత శైలీ, శిల్పం, భావం సహా సమస్త రచనాంగాలనూ అనువదిస్తాడుబీ అంతిమంగా మూలరచయిత హృదయాన్నీ, మేధనూ అనువదిస్తాడుబీ అలా తనే మూల రచయిత అయి పోతాడు. ఇది మాంత్రికులు చెప్పే పరకాయ ప్రవేశానికేమాత్రం తక్కువ కాదు. ఎంత కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చినా ఈ సహజ మేధకు ప్రత్యామ్నాయమవుతుందా అన్నది సందేహమే. ఇంతకీ సారాంశమేమిటంటే, మూల రచయితది ఏకపాత్రాభినయమైతే, అనువాదకుడిది ద్విపాత్రాభినయంబీ అతని(లేదా ఆమె)లో అనువాదకుడు, మూల రచయితా ఇద్దరూ ఉంటారన్న మాట. అలా చూసినప్పుడు ప్రతిభలో అనువాదకుడు మూల రచయితకు దాదాపు సమానుడవుతాడుబీ అదే అతను పడే పరిశ్రమకు వస్తే, అది ద్విగుణితమూ, త్రిగుణితమూ కూడా అవుతుంది. ఆ విధంగా, స్వతంత్ర రచయిత ప్రథమ గణ్యుడే కానీ, అనువాదకుడు అగస్త్య భ్రాతేమీ కాదు. ఆధునిక కాలానికి వస్తే, దేశీయంగా, విదేశీయంగా కూడా బహు భాషా సాహిత్యాలు, సాహిత్య ప్రక్రియలతో పరిచయం పెరిగి, అనువాద రంగం బహుముఖాలుగా అభివృద్ధి చెందడం చూస్తు న్నాం. కాకపోతే, అనువాదంలో మెళకువలు, ప్రమాణాలు, ఎదుర్కొనే క్లిష్టతా మొదలైన విష యాల్లో ప్రాచీనులు, ఆధునికుల అవగాహనలో పెద్ద తేడా లేకపోవడం ఒక విధంగా ఆశ్చర్యకరమే. అసలు తెలుగు సాహిత్యం నన్నయ భారతానువాదంతో ప్రారంభమవడమే ఒక విశేషమనుకుంటే, అనువాదంలోని క్లేశాన్ని గుర్తించి చెప్పిన తొలి అనువాదకుడు కూడా నన్నయే కావడం మరో విశేషం. అనువాదమంటే కేవలం భాషానువాదం కాదు కనుకనే, 'గహనమైన అర్థాలనే జలాలతో నిండిన భారతమనే మహాసముద్రాన్ని చివరిదాకా ఈదడం బ్రహ్మకైనా సాధ్యమవుతుందా? అయినా నాకు చేతనైన మేరకు ప్రయత్నిస్తా'నని చెప్పుకుని ముందే జాగ్రత్తపడతాడు. భట్ట హర్షుని 'నైషధ' కావ్యాన్ని 'శృంగార నైషధము' పేరిట అనువదిస్తూ శ్రీనాథుడు నిర్దేశించిన ప్రమాణాలు త్రికాలాలలోనూ శిరోధార్యాలే. 'శబ్దాన్ని అనుసరించి, అభి ప్రాయాన్ని గుర్తించి, భావాన్ని ఉపలక్షించి, రసాన్ని పోషించి, అలంకారాన్ని భూషించి, ఔచిత్యాన్ని ఆదరించి, అనౌచిత్యాన్ని పరిహరించి మూలానుసారంగా రచిస్తా'నంటాడాయన. అలా 'మూలానుసారంగా' అనువదించడం కూడా ఒక సార్వకాలికమైన ప్రాథమిక విధేనను కుంటే, 'స్వేచ్ఛానువాదం', 'సంక్షిప్తానువాద' మనేవి మూలాతిక్రమణలే కావచ్చుబీ సరే, అది వేరే ముచ్చట. ఏ రెండు భాషల నిర్మాణమూ ఒకేలా ఉండాలని లేదు కనుక ఒక్కోసారి మూలం నుంచి పక్కకు జరగడమూ అనివార్యమవుతుంది, నిజమే కానీ, అలాంటివి మినహాయింపులు మాత్రమే, నిబంధన మాత్రం మూలానుసరణమే! అసలు దేనికైనా తప్పనిసరి ముడిసరకు ప్రతిభే అనుకున్న ప్పుడు స్వతంత్రమా, అనువాదమా అన్న చర్చ పక్కకు తప్పుకుని అనువాదమే స్వతంత్ర రచన లానూ భాసించవచ్చు.

# వెలుతురు పంచిన మిణుగురు మిడ్కో

మూడు దశాబ్దాల పైగా ఒరిస్సా, దండకారణ్యం ఉద్యమ ప్రాంతాల్లో అజ్ఞాతంగా ఉండిపోయిన గుముడవల్లి రేణుక ఇవాళ దేశ సరిహద్దులు దాటి విశ్వవ్యాప్తంగా తన కథలు, కథనాల రూపంలో వెలుగు ప్రసరిస్తోంది. మిడ్కో అనే ఆదివాసీ పదాన్ని తన కలం పేరుగా మార్చుకుని మిణుగురు పురుగులాగే ప్రజల జీవితాల్లోని చీకటి వెలుగులకు అక్షర రూపమిచ్చిన రచయిత రేణు.




### మొలకలు

తెలంగాణ సాయుధ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్థూపం వద్ద ఆడుకుంటూ బాల్యం గడిపిన రేణుక అక్కడే సమాజం తీరును తెలుసుకుంది. విప్లవ రాజకీయాలతో ప్రభావితమైన కుటుంబ నేపథ్యంలో పెరిగిన ఆమెలో తన తల్లిదండ్రుల ప్రజాస్వామిక వైఖరి నుంచి కొత్త భావాలు మొగ్గ తొడిగాయి. పెద్దలు త్వరపడి చేసిన పెళ్లిలో ఇమడలేక, భర్త వేధింపులు తట్టుకోలేక రెండేళ్లలోనే వివాహ బంధాన్ని తెంచుకుని జీవితాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. ఆడపిల్లలు తమ కాళ్లపై నిలబడడానికి చదువు అవసరం అనే గ్రహింపుతో బీఏ పూర్తి చేసిన రేణు ఎంఏ తెలుగులోనూ, ఎల్ఎల్‌బీ లోనూ ప్రవేశం దొరికితే తిరుపతి వరకూ వెళ్లి పద్మావతి యూనివర్సిటీలో లా కోర్స్ ఎంచుకుంది.

### రేపటి సూర్యుడు

### మార్గదర్శి పద్మక్క

తిరుపతి పట్టణ మహిళా ఉద్యమ ఆర్గనైజర్‌గా పనిచేస్తున్న పద్మతో పరిచయం ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. అప్పటి నుంచి మహిళా శక్తి సంస్థలో పని చేయడం, దాని ఆధ్వర్యంలో నడిచే మహిళా మార్గం పత్రిక ద్వారా ఆమె సాహిత్య, ఉద్యమ జీవితం తొలి అడుగులు పడ్డాయి. ఆ క్రమంలోనే తిరుపతి సాహితీ మిత్రుల పరిచయం, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రముఖ రచయిత్రుల తోటి పరిచయం చాలా సహజంగా కథలను రాసే ఆమె లోని నైపుణ్యాలను మరింత సానబట్టాయి. 2002 నుంచి 2024 వరకు మహిళా మార్గం పత్రికకు ఆమె రాసిన కథలు, స్పందనలు, నివేదికలు, కవితలు, వ్యాసాలు, పుస్తక పరిచయాలు, సంపాదకీయాలు అజ్ఞాత జీవితానికి ముందు ఆమెని రచయిత్రిగా, ఉద్యమకారిణిగా తీర్చిదిద్దాయి.

సముద్రం

ఒక్క అక్షరం కూడా తన గురించి రాసుకోలే..

1993లో నలుపు పత్రికకు తొలి కవిత రాసి పంపినప్పటి నుంచి 2025 మార్చి చివరలో ఎన్‌కౌంటర్ అనే రాజ్య హత్యకు గురై కన్ను మూసే దాకా... ఆమె సామాజిక బాధల గురించే తప్ప తన గురించి వ్యక్తిగా ఒక్క అక్షరం కూడా రాసుకోలేదు. కొట్టు, నరుకు, చంపు, పగ, కసి, ప్రతీకారం వంటి పదాలు, భావనల జోలికి పోకుండా 35 సంవత్సరాలుగా స్త్రీ కేంద్రక రచనలు సాధారణ స్త్రీల వ్యథలపైనే దృష్టి సారించింది రేణుక. విరసం తరపున ఆమె సమగ్ర సాహిత్యం ప్రచురించాలని రచనల సేకరణలో దిగిన తర్వాతే రచయితగా మిడ్కో విస్తృతి అర్థమైందని ఆమె రచనల సంపాదకత్వ బాధ్యత వహించిన బి. అనురాధ చెప్పారు. అసంఖ్యాకమైన పేర్లతో ఆమె రాసిన ఇంతవరకు వెలుగులోకి వచ్చిన 36 కథలను రెండు సంపుటాలుగా, ఆమె రాసిన వ్యాసాలను ఒక సంపుటిగా విరసం ప్రచురించింది. అవి 1. మెట్లమీద, 2. ప్రవాహం. 3 విముక్తి బాటలో.

సాగర తీరాన..

'భావుకత' స్త్రీవాద కథకు తొలి ద్వారం

మోత్కూర్ హరి విద్యాలయంలో చదివేటప్పుడు అక్కడి ప్రిన్సిపాల్ పద్మావతి మేడమ్ రేణుకకు తొలి ఇన్‌స్పిరేషన్‌గా నిలిచింది. దేవుడు లేడని చెప్పడమే కాదు.. ఆడవాళ్లు పేదవాళ్లయినా, ఏ వర్గం వాళ్లయినా ఆడవాళ్ల మీద అణచివేత ఉంటుంది అని చెప్పేది. ఆమె మాటలే ప్రేరణగా తీసుకున్న రేణు బానిసకొక బానిసకొక బానిసవై బానిసా అనే శ్రీశ్రీ ప్రసిద్ధ కవిత గుర్తుకొచ్చే కథ రాసింది. భూస్వామి లాగే కూలీలను అణచి పెట్టే అతడి దొరసాని కూడా దొర దగ్గర కుక్కిన పేనులాగే ఉంటుంది అనే సారాంశంతో రాసిన కథ అది. అది నలుపు ఆఫీసులో పేజీ మిస్ అయి ప్రచురణ కాలేదు. తర్వాత నలుపు సబ్ ఎడిటర్, మిత్రుడు చక్రవేణు సలహాతో రాసిన కథ 'భావుకత'.

### కాఫీ ఇవ్వకపోతే భావుకులు చచ్చిపోరూ..

మన సమాజంలో భావుకత అనేది పురుషులకు మాత్రమే పరిమితమై స్త్రీలు పని తప్ప మరేమీ ఎరుగని జడత్వంలోకి ఎందుకు వెళ్లిపోతారో హృద్యంగా చెప్పిన కథ అది. నేను భావుకుడిని అని ఎప్పుడే చెప్పుకునే భర్తకు 'ఉదయాన్నే సరిగ్గా ఆరు గంటలకు నేను వేడి వేడి కాఫీ ఇవ్వకపోతే తనలోని 'భావుకుడు' కిటికీ దగ్గరే పడి చచ్చిపోడూ' అనుకునే భార్య గురించిన కథ అది. 'మీరు సూర్యోదయాల్ని చూస్తూ పరవశించే వేళ.. మీకోసం మేం కాఫీలు కలుపుతుంటాం.. మీరు హాయిగా ఆదమరిచి నిద్రపోయే వేళ మీ పిల్లలకు మేం పాలిస్తూ జోకొడుతూ ఉంటాం' అనే కవిత ఆ కథలో ఉంది. సావిత్రి గారు అంతకు కొన్నేళ్ల క్రితం రాసిన బందిపోట్లు కవితకు ఏమాత్రం తీసిపోని కవిత అది. భార్య చేసే సేవలతో ఈ దేశపు మగాళ్లు అనుభవిస్తున్న సమస్త సుఖాలను ఈ కవిత చెబుతుంది.

మా కుటుంబంతో రేణుక అనుబంధం

చివరగా ఒక మాట తప్పనిసరిగా మిడ్కో గురించి చెప్పాలి. తన కథల నేపథ్యం గురించి ఈ పుస్తకం చివరి పేజీల్లో రాసుకున్న రేణుక మా కుటుంబం గురించి కూడా ప్రస్తావించి ఉంటుందని ఊహించలేకపోయాను. గుట్టపల్లి ఎన్ కౌంటర్‌లో రాయలసీమలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్న రెడ్డెప్ప (మంగలి కిష్టప్ప) ఆయన సహచరి, తమ్ముడు, కొరియర్ నేలకొరిగినప్పుడు వారి శవాలను రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడే సుండుపల్లి మండలంలోని పల్లెలో ఉన్న మా అమ్మ నాన్నకు ఈ విషయం తెలిసి నేను కూడా చనిపోయానేమో అనే వేదనతో ప్రభుత్వాసుపత్రికి వచ్చి నేను కాదని బంధువులందరూ సంతోష పడుతుంటే అమ్మ ఒక మాట అన్నదట. 'తను కాకపోయినా ఎవరో ఒకరైతే చనిపోయింద్రు కదా' అని మా అమ్మ అన్నట్లు రేణు చెప్పింది. దాన్నే 'ఈ శోకం ఎందరిది' కథగా రాశానని రేణు రాసింది. ఆ చివరి పేజీలు చదువుతుంటే చలించిపోయాను నేను.

### ఈ శోకం ఎందరిది?

ఎక్కడ కడివెండి గ్రామం. ఎక్కడ తిరుపతి, ఎక్కడి గుట్టపల్లి ఎన్ కౌంటర్, ఎక్కడ మా అమ్మ మాటలు. వాటిని తీసుకుని రేణుక 'ఈ శోకం ఎందరిది' అని కథ రాయడం ఏమిటి.. గుండె పగిలి చెబుతున్నా.. రేణూ.. నువ్వు కడివెండి బిడ్డవు మాత్రమే కాదు.. మా తిరుపతి బిడ్డవు. మా రాయచోటి బిడ్డవు. మా వంటి వారి జీవితాలను కూడా ఇంత దగ్గరగా స్పృశించావు కదా తల్లీ. చివరకు నీకు ఇలా జోహార్లు చెప్పడానికి మేం ఇంకా బతికి ఉన్నామా చదువుల తల్లీ.. ఇప్పుడు నీ ఈ కథల ద్వారా నీ జ్ఞాపకాలను మాత్రమే మాకు మిగిల్చావు గద అమ్మా..

# జాతీయ భద్రతకు పౌర సైనికులు

అంతర్జాతీయంగా ఆర్థిక పోటీ తీవ్రమవుతోంది. యుద్ధాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లతో, గూఢచారులతో ప్రభుత్వ విభాగాలకే కాక పౌరులకూ ప్రమాదం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో పౌరులు, సైనికులు కలిసి విదేశీ ముప్పులను సమైక్యంగా ఎదుర్కోవాల్సి వస్తోంది. ఆ మేరకు జాతీయ భద్రతకు సంబంధించిన అంశాల్లో నవతరానికి తగిన శిక్షణ అందించాల్సిన సమయమొచ్చింది! జాతీయ భద్రత అనేది ఒకప్పుడు విద్యాసంస్థల పాఠ్య ప్రణాళికల్లో ప్రత్యేక బోధనాంశంగా కాకుండా రాజనీతి శాస్త్రంలో ఒక భాగంగా ఉండేది. రెండో ప్రపంచ యుద్ధం అంతర్జాతీయ భద్రతా పరిస్థితులను సమూలంగా మార్చేయడంతో దీన్ని విడిగా పాఠ్యాంశంగా చేర్చారు. భారతదేశంలో మొదటిసారి 1940లో అలహాబాద్ విశ్వవిద్యాలయంలో రక్షణ, భద్రతా వ్యవహారాల అధ్యయన విభాగాన్ని ఏర్పాటుచేశారు. బ్రిటన్‌లో యుద్ధ అధ్యయన విభాగం, అమెరికాలో భద్రతా వ్యవహారాల విభాగం ఆ రోజుల్లోనే ఏర్పడ్డాయి. ఏ పేరుతో పిలిచినా ఆ విభాగాలు యుద్ధం, భౌగోళిక-రాజకీయ వ్యవహారాలు, మానవులపై అవి చూపే ప్రభావం, వాటికి మనిషి స్పందించే తీరు గురించి అధ్యయనానికి ఉపకరిస్తాయి. జాతీయ భద్రత, ప్రజల భద్రత ఒకే నాణేనికి బొమ్మాబొరుసు లాంటివి. స్వదేశంలో, ఇతర దేశాలతో వ్యాపార, ఆర్థిక సంబంధాలు నిరాటంకంగా కొనసాగే వాతావరణం జాతీయ, పౌర భద్రతకు కీలకం.

అయిదు రంగాలకు రక్షణ ఛత్రం

ప్రస్తుతం ప్రపంచం మళ్లీ సంఘర్షణలను చవిచూస్తోంది. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ సమరం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, ఇటీవల పాకిస్థాన్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ల గురించి ఇక్కడ ప్రస్తావించాలి. ముదిరిన భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల నడుమ జాతీయ భద్రత ఎనలేని ప్రాధాన్యం సంతరించుకుంటోంది. అందులో మొదట



సరిహద్దుల భద్రత గురించి మనం చర్చించుకోవాలి. భారతదేశానికి పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, మయన్మార్‌లతో 15వేల కిలోమీటర్ల పొడవైన భూసరిహద్దులు, శ్రీలంకతో జల సరిహద్దు ఉంది. సుదీర్ఘ సముద్ర తీరంలో గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రాలు నెలకొని ఉన్నాయి. అండమాన్, నికోబార్ దీవులు, పుదుచ్చేరి, డామన్ డయ్యు, లక్ష దీవులు కూడా మన సముద్ర తీరంలో భాగమే. ఈ సువిశాల తీర ప్రాంతాన్ని రక్షించుకోవడం జాతీయ భద్రతకు ప్రాణావసరం. దీనికి తోడు పారిశ్రామికోత్పత్తి-సేవల రంగం, సైబర్ సీమ, అంతరిక్ష రంగం, రాజకీయ-సాంస్కృతిక రంగాల్లో మన ప్రయోజనాలనూ కాపాడుకోవాలి. ఈ అయిదు సీమలను పంచభూతాలుగా వ్యవహరించవచ్చు. దేశ సుస్థిరాభివృద్ధికోసం వీటిని సంరక్షించుకోవాల్సిన అవసరాన్ని యువతకు తెలియజేయాలి. దేశ రక్షణకు అవసరమైన నిపుణులను తీర్చిదిద్దుకోవడానికి తగిన కొత్త కోర్సులను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిల్లో జాతీయ భద్రతను బోధనాంశంగా చేయాలి. 'స్వయం' (స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్ ఫర్ యంగ్ యాస్పైరింగ్ మైండ్స్) మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్స్ (మూక్) ద్వారా జాతీయ భద్రతపై ఉచిత ఆన్‌లైన్ కోర్సు అందించడం దీనికి తొలిమెట్టు అవుతుంది. త్రివిధ సాయుధ బలగాలు, పోలీసు, సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), తీరరక్షక దళం (కోస్ట్‌గార్డ్) సంప్రదాయ భద్రతా విభాగాల కిందకి వస్తాయి. వాతావరణ, పర్యావరణ, ఆహార, ఆరోగ్య, ఇంధన, జలవనరుల భద్రతను సంప్రదాయేతర భద్రతా రంగాలుగా పరిగణిస్తారు. జాతీయ భద్రతా కోర్సులో సంప్రదాయ, సంప్రదాయేతర భద్రతా రంగాల గురించీ పాఠ్యాంశాలు ఉండాలి. భారత చరిత్ర, తత్వ, రాజనీతి శాస్త్రాలు, అంతర్జాతీయ సంబంధాలు, భౌగోళిక-రాజకీయాలు, సైన్స్-టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, వైద్యం తదితరాల్లోని ముఖ్యాంశాలతో కూడిన బహుముఖ బోధనాంశంగా జాతీయ భద్రతను తీర్చిదిద్దాలి. వీటికి కృత్రిమ మేధ, సైబర్ భద్రత, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్‌డేటా, మెటావెర్స్, 5జీ, 6జీ కమ్యూనికేషన్ సాంకేతికతలు, క్వాంటమ్ కంప్యూటింగ్ అంశాలనూ జోడించాలి. మన సరిహద్దు వివాదాల పూర్వాపరాలను, ప్రాచీనకాలం నుంచి ఆధునిక కాలం వరకు మన యుద్ధ వ్యూహ ధురంధరుల ఆలోచనా సరళిని బోధించాలి. భూతల, సముద్రతల, గగనతల, అంతరిక్ష, సైబర్ పోరాట రీతులను ఆకళింపు చేయాలి.

## వచ్చే నెల 6 నుంచి బీసీ హాస్టళ్లలో 'ఫ్రెషర్స్ డే' వేడుకలు

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి : బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడ్రోజుల పాటు బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటికే బీసీ హాస్టళ్లలో అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు ముగించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ఆదేశించామన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, విద్యా కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ ఫ్రెషర్స్ డే వేడుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారితో పాటు జిల్లా కలెక్టర్లు, జేసీలు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎమ్డీవోలు...ఇలా అన్ని స్థాయి అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొనబోతున్నారన్నారు. కొత్త ప్రాంతం, కొత్త మనుషుల కావడం వల్ల సహజంగానే విద్యార్థులు బిడియం, భయానికి లోనవుతారన్నారు. ఫ్రెషర్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థుల మధ్య సుహృద్భావ, స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. కొత్త స్నేహితులతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి, నూతనోత్సాహం కలిగించడమే ఫ్రెషర్స్ డే లక్ష్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ పై ప్రజావాణిలో ఫిర్యాదు ...



కామారెడ్డి, :కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కరడ్ పల్లి గ్రామానికి చెందిన సంపత్ గౌడ్ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజావాణిలో ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ హనుమంతరావు పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం సంపత్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ రెడ్డిపేట్ గ్రామానికి చెందిన స్వామిగౌడ్ నకిలీ ఓటర్ ఐడి, ధ్రువ పత్రాలను సృష్టించి కరడ్ పల్లి గ్రామంలో కల్లు దుకాణం లైసెన్సు పొందారని సంపత్ గౌడ్ ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికీ ఆధారాలతో నిరూపించినా కాని అతని లైసెన్స్ రద్దు చేయడం లేదని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సూపరిండెంట్ పై వెంటనే ఆ లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ పట్టించుకోవడంలేదని అన్నారు. సోమవారం నాడు ప్రజావాణిలో ఎక్సైజ్ సూపరిండెంట్ పై ఫిర్యాదు చేశానని తెలిపారు. గత వారం రోజుల క్రితం ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ కలిస్తే రెసిడెన్సిల్ సర్టిఫికెట్ తీసుకువస్తే స్వామి గౌడ్ యొక్క లైసెన్సును రద్దు చేస్తానని తప్పించుకు తిరిగే మాటలు చెప్పారని అన్నారు. తను చర్యలు తీసుకునే ప్రవర్తన సరిగా లేదని మరల ఈ రోజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశానన్నారు. దయచేసి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్వామి గౌడ్ కల్లు దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని కోరారు.

## ఇరిగేషన్ అధికారులతో మంత్రి సవిత సమీక్ష

### రైతులకు సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశం



పెనుకొండ : ఇరిగేషన్ శాఖ నుండి రైతులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు మంత్రి సవితమ్మ ఆదేశించారు. పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం నందు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష చేశారు.రైతులకు, సామాన్యులకు అవసరమైన నిత్యావసరాలకు నీరు, తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించే పలు అంశాలపై పెనుకొండ నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు అందించడానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించారు.హంద్రీనీవా కెనాల్ నుంచి నిర్మించాల్సిన ఫీడర్ ఛానల్ గుర్తించి వాటికి అవసరమైనటువంటి నిధులను ఏ విధంగా సమకూర్చాలి, వాటికీ ఎంత నిధులు అవసరమవుతాయి అన్ని వివరాలు అందించాలని , అతి త్వరలో వాటికి అవసరమైనటువంటి పక్కా ప్రణాళికను తయారు చేయవలసిందిగా హంద్రీనీవా అధికారులను మరియు మైనర్ ఇరిగేషన్ అధికారులను మంత్రి సవితమ్మ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ఈ లు మురళి, గురుమూర్తి శ్రీనివాసులు, డి ఇ రామసుబ్బయ్య, రేణుకా, ఏఈ లు లక్ష్మీనారాయణ లక్ష్మీపతి భరత్,వినోద్ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ బస్సు ఢీకొని కార్పెంటర్ మృతి ...



కామారెడ్డి, జిల్లా :రోజువారి జీవనోపాధిగా వచ్చే కూలిని ఆర్టీసీ బస్సు రూపంలో మృత్యువు కబళించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు టీవీఎస్ వాహనంపై వెళ్తున్న కార్పెంటర్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పైడాకుల నారాయణ (52) టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై కామారెడ్డికి రోజువారీగా వచ్చి దినేసరి కూలీగా కార్పెంటర్ పని చేసుకుని కూలీగా వచ్చిన డబ్బులతో కుటుంబ పోషణ చేసుకునేవాడు. సోమవారం నాడు ఉదయం కార్పెంటర్ పని కోసం కామారెడ్డికి రాగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డులో కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పైడాకుల నారాయణ నడిపిస్తున్న ఎక్సెల్ వాహనాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తలకు హెల్మెట్ ధరించి ఉంటే బ్రతికేవాడని స్థానికులు తెలిపారు. మరో రెండు నిమిషాల్లో పని ఉన్నచోటుకు చేరుకునే వారని,బస్సు రూపంలో నారాయణ మృత్యువును కవలించిందని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం దమ్మత్తులో ట్రైన్ ని ఆపేశాడు ఓ చిచ్చరపిడుగు...



కామారెడ్డి, :మద్యం మత్తులో రైలు పట్టాలపై ఓ వ్యక్తి హల్చల్ చేశాడు. ఆదివారం నాడు రాత్రి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలో రైల్వే గేటు వద్ద కరీంనగర్ నుంచి కాచిగూడ వైపు వెళ్తున్న డెమో ట్రైన్ వస్తున్న సమయంలో రైల్వే సిబ్బంది రైల్వే గేటును మూసివేశారు. అదే సమయంలో అక్కడే మద్యం షాపులో నుండి బయటకు వచ్చిన నలుగురు మేస్త్రీలు. ట్రైన్ వస్తున్న సమయంలోనే గేటు దాటారు. నలుగురి మేస్త్రిలో మాల్యాద్రి అనే మేస్త్రి నెమ్మదిగా రైల్వే పట్టాలు దాటుతున్న సమయంలో రైలు కాస్తంత ఢీకొనడంతో మాల్యాద్రి గాయపడ్డాడు. అతని ముఖానికి గాయాలయ్యాయి. మద్యం మత్తులో ముందట ఏమి నడుస్తుందోనని గ్రహించక రైలు నన్ను ఢీకొడుతుందా అంటూ ఆగ్రహించిన మాల్యాద్రి రైల్వే వెంబడి పరిగెడుతూ వెళ్లి రైలుకు ఎదురుగా పట్టాలపై నిల్చొని హల్చల్ చేశారు. దీంతో సుమారు 20 నిమిషాల పాటు రైలు నిలిచిపోయింది. ప్రయాణికులు వెంటనే రైల్వే అధికారులకు సమాచారం అందించడంతో రైల్వే పోలీసులు, రైల్వే సిబ్బంది చేరుకొని పట్టాలపై నుంచి మాల్యాద్రిని పక్కకు తీసుకెళ్లారు. గాయపడ్డ మాల్యాద్రిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మాల్యాద్రిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. రైల్వే గేటు సమీపంలో ఉన్న వైన్స్ షాపులో నుండి మద్యంమత్తులో మందుబాబులు చాలానే వీరంగం సృష్టిస్తున్నారని రైల్వే పోలీసులు తెలిపారు.

# మేము మీ సమస్య విన్నాం.. పరిష్కారం చూపిస్తాం

మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

4వార్డులలో గ్రీవెన్స్.. పెద్ద ఎత్తున వచ్చిన అర్జీలు

వికలాంగుల వద్దకు వెళ్లి అర్జీ స్వీకరించిన శ్రీరామ్

కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు

త్వరలోనే వస్తాయి.. ఆందోళన వద్దు

ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణాలు కూడా ప్రభుత్వం

చేపడుతుందన్న శ్రీరామ్



ధర్మవరం : ప్రజలు తమ వద్దకు వచ్చి చెప్పిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో మూడవ రోజు మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. 37వ వార్డులోని మారుతీనగర్ పార్క్, 38వ వార్డు కొత్తపేట రైల్వే స్కూల్ వద్ద, 39వ వార్డు రాంనగర్ సచివాలయం వద్ద, 40వ వార్డు తారకరామాపురం డిగ్రీ కళాశాల వద్ద గ్రీవెన్స్ నిర్వహించారు. 39వ వార్డు మినహా మిగిలిన మూడు చోట్ల పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగులు తమ సమస్య చెప్పుకునేందుకు రాగా.. శ్రీరామ్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అర్జీలు తీసుకున్నారు. వారి సమస్య ఏంటన్నది తెలుసుకుని.. దీనిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఇళ్లు, ఇళ్ల పట్టాలు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాలు సాంకేతిక కారణాలతో అందని అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని.. అందులో సాధ్యమైనవి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని.. అయితే ఇందులో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు కూడా ఉన్నాయమన్నారు. వీటిని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందని వాటికి పరిష్కారం చూపుతున్నామన్నారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని చాలా మంది అడుగుతున్నారని.. ఇప్పటికే వీటికి సంబంధించిన కసరత్తు కూడా పూర్తైందన్నారు. త్వరలోనే వారికి పింఛన్లు, రేషన్ కార్డులు వస్తాయన్నారు. వీటికి అనుబంధంగా ఉన్న పథకాలు కూడా వస్తాయన్నారు. మరోవైపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తాయని, ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతుందని శ్రీరామ్ స్పష్టం చేశారు....

# ఆగస్టు 8న వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు :

### టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం



తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 8న నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులోని ఆస్థానమండపంలో సోమవారం జేఈవో వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి కుంకుమ, గాజులు, ప్రసాదాలు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 8వ తేదీ శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆస్థానమండపంలో వరలక్ష్మీ వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారు నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు చెప్పారు. వరలక్ష్మీ వ్రతంలో భక్తులు(ఇద్దరు) రూ.1000/- చెల్లించి పాల్గొనవచ్చున్నారు. ఈ కారణంగా అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, ఊంజల్‌సేవలను టీటీడీ రద్దు చేసినట్లు తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉండడంతో మరింత మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని జేఈవో అధికారులకు సూచించారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేయాలని, భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు పంపిణీ చేసేందుకు కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, గాజులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆకట్టుకునేలా భజన బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, ఇతర ప్రాంతాల్లో మరింత ఆకర్షణీయంగా, ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణ చేపట్టాలని సూచించారు. స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని ఆలయ పరిసర రహదారులు, సమీప ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, సెక్యూరిటీ సమస్యలు తలెత్తకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు వీలుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్థానమండపంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూ లైన్లు, ఆలయ పరిసరాలలో పెండాల్స్, సూచిక బోర్డులు, ఎల్.ఈ.డీ స్క్రీన్ లు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన శ్రీవారి సేవకులు, పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులనుసమకూర్చుకోవాలన్నారు. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

**పురాణ ప్రాశస్త్యం :**

పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్టత, అచరించవలసిన విధానాన్ని తెలియచేసినట్లు స్కంద, భవిష్యోత్తర పురాణాల ద్వారా తెలుస్తుంది. కావున సాక్షత్తు శ్రీ మహాలక్ష్మీ అవతరించిన దివ్యస్థలం తిరుచానూరు. శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ఆనవాయితీ. శ్రవణ మాసంలో ఈ వ్రతం చేసిన మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబసౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస చార్యులు, బాబు స్వామి, మణికంఠ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ పి. హరింద్రనాథ్, ఎస్.ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వేంకటేశ్వర్లు, అన్నదానం డిప్యూటీ ఈవో సెల్వం, విజీవో సురేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పచ్చటి సుస్థిర భవిష్యత్తుకోసం...



నేడు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం. వేగవంతమైన పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, అడవుల నరికివేత వంటివాటితో ప్రస్తుతం పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. దానివల్ల వాతావరణ మార్పులు, జీవవైవిధ్య నష్టం, కాలుష్యం వంటి సమస్యలు ముమ్మరిస్తున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో సామాజిక అటవీకరణ ఒక శక్తివంతమైన సాధనంగా అక్కరకొస్తుంది. పర్యావరణాన్ని పరిరక్షించడానికి, ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సమాజాలు కలిసి చేపట్టే మొక్కల పెంపకం కార్యక్రమాలనే సామాజిక అటవీకరణ అంటారు. ఇందులో భాగంగా ఖాళీ ప్రదేశాలు, రోడ్ల పక్కన, కమ్యూనిటీ భూములు, వ్యక్తిగత పొలాలు, వర్షాభావ ప్రాంతాలు.. ఇలా చాలా చోట్ల మొక్కలు పెంచుతారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడే స్థానిక ప్రజల అవసరాలను తీర్చడం ద్వారా సహజ వనా లపై ఒత్తిడిని తగ్గించడమే దీని ప్రధాన లక్ష్యం.

### బహుళ ప్రయోజనాలు


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు దశాబ్దాల క్రితం సామాజిక అడవుల కార్యక్రమం ఉద్ధృతంగా మొదలైంది. ప్రభుత్వం, ప్రజలు ఉత్సాహంగా మొక్కలు నాటారు. సరైన స్థలాలూ మొక్కల ఎంపిక కొరవడి, నాటిన వాటికి రక్షణలేక చెట్లుగా ఎదిగినవి తక్కువగా ఉండేవి. గత కొన్ని సంవత్సరాల్లో ఈ కార్యక్రమం మీద శ్రద్ధ తగ్గిందనే విమర్శలున్నాయి. మొక్కలు, వాటి రక్షణ కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యమివ్వడం చూస్తూనే ఉన్నాం. ఈ పరిస్థితుల్లో సామాజిక అడవులపై అందరూ నిశితంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. సామాజిక అటవీకరణలో భాగంగా స్థానికంగా అంతరించిపోతున్న లేదా అరుదైన జాతుల మొక్కలను పెంచాలి. దానిద్వారా జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించవచ్చు. పక్షులకు, కీటకాలకు, చిన్న జంతువులకు ఆవాసాలను కల్పించవచ్చు. సామాజిక అటవీకరణ కార్యక్రమాలను పెద్దయెత్తున చేపడితే- వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గణనీయంగా తగ్గించవచ్చు. తద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని నియంత్రించవచ్చు. సామాజిక అటవీకరణ ద్వారా కొండ వాలు ప్రాంతాల్లో, నదుల ఒడ్డున మొక్కలను పెంచడం వల్ల నేల కోతను అరికట్టవచ్చు. అంతేకాకుండా, చెట్ల ఆకులు రాలి నేలకు సేంద్రియ పదార్థాన్ని చేర్చి, భూమిని సారవంతం చేస్తాయి. ఇది వ్యవసాయ ఉత్పాదకతను కూడా మెరుగుపరుస్తుంది. అడవులు వర్షపు నీటిని నిల్వ ఉంచి, భూమిలోకి ఇంకడానికి సహాయపడతాయి. తద్వారా భూగర్భ జలమట్టాలు పెరిగి నీటి కొరత తగ్గుతుంది. సామాజిక అటవీకరణ కార్యక్రమాలు జలవనరుల సంరక్షణకు తోడ్పడతాయి. నదులు, చెరువులు, బావుల్లో నీటి లభ్యతను పెంచుతాయి. పారిశ్రామిక ప్రాంతాల చుట్టూ, పట్టణాల్లో గ్రీన్ బెల్టుల ఏర్పాటు ద్వారా వాయు కాలుష్యాన్ని పరిమితం చేయవచ్చు. దీనివల్ల ధ్వని కాలుష్యమూ అదుపులోకి వస్తుంది. సామాజిక అటవీకరణ విజయవంతం కావడానికి స్థానిక ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం. ఈ కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణం పట్ల అవగాహనను పెంచుతాయి. సామాజిక అటవీకరణ పర్యావరణ ప్రయోజనాలనే కాకుండా, ఆర్థిక లాభాలనూ అందిస్తుంది. కలప, పండ్లు, పశుగ్రాసం, ఔషధ మొక్కలు వంటి అటవీ ఉత్పత్తులను పొందవచ్చు. ఇది స్థానికుల జీవనోపాధికి మద్దతునిస్తుంది. సహజ అడవులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలనూ సృష్టిస్తుంది.

### ప్రభుత్వాల బాధ్యత ఇదీ

మొక్కల పెంపకానికి ప్రస్తుత వర్షాకాలం అత్యంత అనుకూలం. ఈ సమయంలో నాటిన మొక్కలు ఏపుగా పెరుగుతాయి. అయితే, కేవలం అలంకరణ కోసం కాకుండా, బహుళ ప్రయోజనకరమైన మొక్కలను నాటడంపై దృష్టి సారించాలి. వేప, రావి, చింత, మామిడి, సుబాబుల్, టేకు వంటివాటిని నాటాలి. ఇవి పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, స్థానిక ప్రజలకు కలప, పండ్లు, పశుగ్రాసం, ఔషధాలు తదితరాలను అందిస్తాయి. కాబట్టి ప్రభుత్వాలు సామాజిక అటవీకరణ కార్యక్రమాలను పటిష్ఠంగా అమలుచేయాలి. అందులో భాగంగా నాటేందుకు వీలైన మొక్కల వివరాలను ప్రాంతాల వారీగా, నర్సరీల వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఉచితంగా లేదా, నామమాత్రపు ధరకు వాటిని లభ్యపరచాలి. నివాస ప్రాంతాల్లో, పొలం గట్ల మీద పెంచుకునేందుకు పనికొచ్చే మొక్కలే పెంచాలి. అడవుల్లో నాటే జాతులను ప్రజలు తీసుకోరు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాలయాలు, ప్రజలందరూ కలిసికట్టుగా కృషిచేస్తేనే భావితరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పర్యావరణం అందుతుంది. సామాజిక అటవీకరణ అనేది పచ్చటి, సుస్థిరమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది.

# నీకోసం... నేనున్నా!

మనకేదైనా కష్టం వస్తే ఎవరితో చెప్పుకొంటాం? కుటుంబసభ్యులతోనే కదా! ఒకవేళ కష్టానికి కారణమే వాళ్లయినప్పుడు, లేదా వాళ్లకు చెప్పుకోలేని విషయం అయినప్పుడు.. ఎవరైనా సాంత్వన కోసం చూసేది స్నేహితులవైపే. అలాంటి ఓ ఫ్రెండ్ మీరైనప్పుడు ఎలా వ్యవహరిస్తారు? మీ నేస్తానికి ధైర్యాన్నివ్వడానికి ఎలాంటి మాటలు చెబుతారు? ఆప్తుల్ని కోల్పోయి దుఃఖంలో ఉన్న ఫ్రెండ్‌ని పలకరించడానికి వెళ్లాల్సిన సందర్భాలు అందరికీ ఎదురవుతాయి. అక్కడ ఏం మాట్లాడాలో తెలియక ఏదో ఒకటి చెప్పే బదులు మౌనంగా ఉండటమే మంచిది. సన్నిహితులైతే దగ్గరికి తీసుకోవడం, భుజం తట్టడం లాంటి వాటి ద్వారా నీకు నేనున్నానన్న భావన కలిగించవచ్చు. అక్కడి పరిస్థితిని బట్టి మనం చేయగల సాయం ఏదైనా ఉంటే చేయాలి. సొంతవాళ్లను కోల్పోయిన బాధలో ఉన్నవాళ్లకు- 'ఇలాంటప్పుడే ధైర్యంగా ఉండాలి, నువ్వు తొందరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను' వంటి రొటీన్ ఊరడింపులు అనవసరం. అసలే షాక్‌లో ఉన్నవారిని- అలా ఎలా జరిగింది, ఎందుకు జరిగింది లాంటి ప్రశ్నలు అడగటం భావ్యం కాదు. ఆ బాధ వారిది మాత్రమే కాదు, మనది కూడా అన్న భావన వాళ్లలో కలిగేలా ప్రవర్తిస్తే, వారికి దుఃఖం కాస్త తగ్గుతుంది. బాధలోంచి బయటపడటానికి ఒక్కొక్కరికి ఒక్కో సమయం పట్టొచ్చు. అప్పటివరకు వారికి భరోసానిస్తూనే ఉండాలి. మర్చిపోవడానికి ప్రయత్నించమని చెప్పొద్దు. దుస్తులు మార్చినంత సులువుగా



మనసులోంచి బాధను తీసిపడేయడం అసాధ్యం. బాధ పడనివ్వాలి. దానినుంచి నెమ్మదిగా తేరుకుంటున్న సమయంలో ఏదో ఒక వంకన కాసేపు బయటికి తీసుకెళ్లవచ్చు. వారిని బాధిస్తున్న ఆ దుర్ఘటన పూర్వాపరాలు తెలుసుకోవచ్చు. మన నుంచి ఎటువంటి సహాయం కావాలో తెలుసుకుని చేయాలి. సొంతవాళ్లను కోల్పోయిన వ్యక్తి జీవితం మునుపటిలా ఉండకపోవచ్చు. స్వభావంలోనూ, ప్రవర్తనలోనూ మార్పు కనిపిస్తుంది. దాన్ని గమనించి తదనుగుణంగా మసలుకోవాలి. అంతేకానీ మారిపోయావని నిష్ఠూరాలు ఆడకూడదు. విషాద సంఘటనను నెలలు గడిచినా మరచిపోలేని వాళ్లను అలాగే వదిలేయకూడదు. తరచూ కలుసుకుంటూ ధ్యాస మళ్లించడానికి ప్రయత్నించాలి. అలాగని ఉపన్యాసాలతో వారికి బ్రెయిన్‌వాష్ చేయాలని చూడకూడదు. వారి ఆరోగ్యం పట్ల మనం శ్రద్ధ చూపుతున్నామని మాత్రమే వారికి తెలియాలి. అవసరమైతే మానసిక వైద్యుల దగ్గరికి తీసుకెళ్లాలి. మద్యపానం అలవాటున్నవారు దాని ద్వారా ఉపశమనం పొందాలని చూస్తారు. పర్యవేక్షణ లేకపోతే అది వ్యసనమై తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. కాబట్టి అటువైపు వెళ్లనివ్వకపోవడమే మంచిది. స్నేహం మనిషి జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తుంది. నేటి ఉరుకులు పరుగుల జీవనశైలిలో మంచి స్నేహితులను కలిగి ఉండటం, మంచి ఫ్రెండ్‌గా ఉండటాన్ని మించిన అదృష్టం లేదు. దాన్ని చక్కగా ఉపయోగించుకోవాలి.

## టీసీఎస్‌లో భారీగా లే ఆఫ్స్.. ఈసారి 12వేల మంది ఔట్..! :




కృత్రిమ మేధరాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస సైతం భారీగా ఉద్యోగాల కోత కు సిద్ధమైంది. కృత్రిమ మేధరాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస సైతం భారీగా ఉద్యోగాల కోత కు సిద్ధమైంది. వచ్చే ఏడాది వరకూ తమ స్టాఫ్‌లో 1,200 వేల మందిని తొలగించనుందీ కంపెనీ. ప్రధానంగా మధ్య స్థాయి, సీనియర్ హోదాలోని వాళ్లను ఇంటికి పంపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్టు ఆదివారం మనీ కంట్రోల్ వార్తా సంస్థతో కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే.కృతివాసన్ వెల్లడించారు.ఐటీ రంగంలో ఏఐతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. అందులో ఉద్యోగాల్లో కోత కూడా ఒకటి. మెటా సహ పలు సంస్థలు లే ఆఫ్స్ ప్రకటిస్తుండగా.. భారత కంపెనీ టీసీఎస్ కూడా తమ సిబ్బందిని 2 శాతానికి తగ్గించుకునే పనిలో నిమగ్నమైంది. వచ్చే ఏడాది వరకూ దాదాపు 12 వేల మందిని తొలగించేందుకు ప్రణాళికలు చేస్తోంది టీసీఎస్.

## కొటక్ మహీంద్రా ప్రాఫిట్ డౌన్





రికొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,472 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. కొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,472 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది నమోదైన రూ.7,448 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది.రిటైల్ కమర్షియల్ వాహనాలకు ఇచ్చిన రుణాలు మొండి బకాయిల జాబితాలోకి చేరడం వల్లనే లాభాల్లో భారీ గండిపడిందని పేర్కొంది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.1,200 కోట్ల నిధులను కేటాయించింది

## ఐపీవోకి నెఫ్రోప్లస్!




ఆసియాలోనే అతిపెద్ద డయాలిసిస్ సేవల సంస్థ నెఫ్రోప్లస్ బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్..పబ్లిక్ ఇష్యూకి(ఐపీవో)కి సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. హైదరాబాద్, జూలై 26: ఆసియాలోనే అతిపెద్ద డయాలిసిస్ సేవల సంస్థ నెఫ్రోప్లస్ బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్..పబ్లిక్ ఇష్యూకి(ఐపీవో)కి సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. ప్రమోటర్లు, వాటాదారులకు చెందిన 1.27 కోట్ల షేర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించడం ద్వారా రూ.353.4 కోట్ల వరకు నిధులు సమీకరించాలని యోచిస్తున్నది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.129 కోట్లను నూతన డయాలిసిస్ క్లినిక్‌లను తెరువడానికి, మరో రూ.136 కోట్లను రుణాలను తీర్చడానికి వినియోగించనున్నది.

## 11వేల యూట్యూబ్ చానల్స్‌పై గూగుల్ వేటు..! చైనా, రష్యావే ఎక్కువ..!




ఎద్ద ఎత్తున యూట్యూబ్ చానల్స్‌పై గూగుల్ చర్యలు చేపట్టింది. ప్రపంచవ్యాప్తంగా 11వేల యూట్యూబ్ చానల్స్‌ను తొలగించినట్లు టెక్ కంపెనీ ప్రకటించింది. ఇందులో చైనా, రష్యాకు చెందిన చానల్స్ అత్యధికంగా ఉన్నాయని కంపెనీ పేర్కొంది. ఎద్ద ఎత్తున యూట్యూబ్ చానల్స్‌పై గూగుల్ చర్యలు చేపట్టింది. ప్రపంచవ్యాప్తంగా 11వేల యూట్యూబ్ చానల్స్‌ను తొలగించినట్లు టెక్ కంపెనీ ప్రకటించింది. ఇందులో చైనా, రష్యాకు చెందిన చానల్స్ అత్యధికంగా ఉన్నాయని కంపెనీ పేర్కొంది. చైనాకు చెందిన 7,700 ఛానెల్స్ ఉన్నాయని తెలిపింది. ఇంగ్లిష్, చైనీస్‌లో ప్రసారం చేసేవి ఉన్నాయని పేర్కొంది. అసత్య ప్రచారం, అపోహలు ప్రచారం చేస్తున్న నేపథ్యంలో వాటిని బ్లాక్ చేసినట్లు చెప్పింది. భారత్‌లో చైనా కమ్యూనిస్టు పార్టీకి అనుకూలంగా ప్రచారాలు నిర్వహిస్తూ.. అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ప్రశంసించే విధంగా కంటెంట్‌ను పోస్ట్ చేస్తున్నట్లు గూగుల్ తెలిపింది. రష్యా చెందిన 2వేలకుపైగా యూట్యూబ్ చానల్స్‌పై వేటు వేసినట్లు పేర్కొంది.ూ చానల్స్ నాటో, ఉక్రెయిన్‌పై విమర్శలు చేస్తూ రష్యాకు అనుకూలంగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లుగా గూగుల్ గుర్తించింది. రష్యాలోని కొన్ని సంస్థలతో ఈ చానల్స్‌కు సంబంధాలు ఉన్నాయని పేర్కొంది. వీటితో పాటు ఇజ్రాయెల్, తుర్కియే, ఇరాన్, ఘానా, అజర్‌బైజాన్, రొమేనియా దేశాలకు చెందిన యూట్యూబ్ చానల్స్ మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే, నిరాధార, కల్పిత కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నాయని.. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్నాయని గూగుల్ తెలిపింది. ఇదిలా ఉండగా.. గూగుల్ ఈ ఏడాది తొలి త్రైమాసికంలో ఇదే తరహా కారణాలతో దాదాపు 23వేల అకౌంట్స్‌ను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నది

# సీఎం రేవంత్ రెడ్డి వరుస ఫుడ్ పాయిజన్ లకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి - బిఎస్పీ



నాగర్కర్నూల్. : ఇ రోజు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిభాపూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శనకు వెళ్ళడం జరిగింది. ఐతే ప్రిన్సిపాల్ పాఠశాల సందర్శనకు అనుమతి లేదని గేట్ తాళం వేయించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ బీసమోళ్ళ యోసేఫ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రములోనీ సంక్షేమ గురుకులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలకు సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా పాలన కొనసాగిస్తున్న రాష్ట్రం తెలంగాణనే అనీ ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాల్లో కొన్ని రోజుల వ్యవధిలోనే పెద్దకొత్తపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో, నేడు మహాత్మా జ్యోతిభాఫూలే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడాన్ని బిఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు 4 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సంక్షేమ గురుకులాల జిల్లా అధికారులతో, ప్రిన్సిపాల్స్ తో మీటింగ్ చేసి ఫుడ్ పాయిజన్ లు జరగకుండా కఠినమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అట్లాగే ప్రభుత్వ వైఖరి కూడా బిఎస్పీ పార్టీ పట్ల సరిగ్గా లేదని విమర్శించారు. నిన్న అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు పాఠశాలను సందర్శిస్తే లేని రూల్స్ - బిఎస్పీ పార్టీకి ఎందుకూ అనీ ప్రశ్నించారు. బిఎస్పీ పార్టీ బహుజనుల సంక్షేమం కోసం, బహుజన విద్యార్థుల సంక్షేమం కోసం గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాడుతుందని అన్నారు. అలాంటి బిఎస్పీ పార్టీకి గురుకుల పాఠశాల సందర్శన లేకపోవడం శోచనీయం అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ఆధిపత్య కులాల వారివనీ, వారి పిల్లలు యి పాఠశాలల్లో చదవడం లేదని ఆరోపించారు. బహుజనుల పిల్లలు ఉన్న పాఠశాలల్లోకి బహుజనుల పార్టీని అనుమతించక పోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. బహుజన విద్యార్థులకు మెరుగైన విద్యా, వైద్యం అందే వరకూ బిఎస్పీ పార్టీ పోరాటాన్ని ఆపదని స్పష్టం చేశారు. అవసరం ఐతే 4 నియోజకవర్గాల ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ ల ముట్టడి కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఇ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సి.కళ్యాణ్, జిల్లా కోశాధికారి దాస్, అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ కృపానందం, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పరుశరామ్, కోశాధికారి భాస్కర్, మండలాల అధ్యక్షులు బర్ల రాజు, రాంచందర్, నాయకులు శంకర్, శివకృష్ణ, శ్రీను, బీవీఫ్ జిల్లా కన్వీనర్ వెంకటేష్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబు, డివిజన్ అధ్యక్షులు రాంచందర్ లు పాల్గొన్నారు.

# రోజూ ఒక కప్పు మోతాదులో క్యాప్సికంను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపించడం లేదు. సాయంత్రం అయిందంటే చాలు, అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. వేడి వేడి స్నాక్స్ అందుబాటులో ఉంటున్నాయి కనుక ఆరోగ్యకరమైన ఆహారాల జోలికి వెళ్లడం లేదు. ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపించడం లేదు. సాయంత్రం అయిందంటే చాలు, అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. వేడి వేడి స్నాక్స్ అందుబాటులో ఉంటున్నాయి కనుక ఆరోగ్యకరమైన ఆహారాల జోలికి వెళ్లడం లేదు. అయితే చిరుతిళ్లను ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. కానీ రోజూ తింటే మాత్రం అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తినాలని వారు సూచిస్తున్నారు. అలాంటి వాటిల్లో క్యాప్సికం కూడా ఒకటని చెప్పవచ్చు. ఇది పలు రకాల రంగుల్లో లభిస్తుంది. కానీ మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగులో ఉండే క్యాప్సికంనే వంటల్లో వాడుతాం. అయితే ఇందులో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యాప్సికంను పెనంపై కాస్త నెయ్యి లేదా బటర్‌తో వేయించి రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

**రోగ నిరోధక శక్తికి..**

క్యాప్సికంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి సైతం త్వరగా కోలుకుంటారు. క్యాప్సికంలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. దీంతో ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. క్యాప్సికంను తినడం వల్ల గాయాలు,



పుండ్లు సైతం త్వరగా నయమవుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్త హీనత తగ్గుతుంది, రక్తం వృద్ధి చెందుతుంది.

**కళ్ల ఆరోగ్యానికి..**

క్యాప్సికంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌పై పోరాటం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. క్యాప్సికంను తింటే వాపులు, నొప్పులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉండేవారికి మేలు జరుగుతుంది. క్యాప్సికంలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి కనుక దీన్ని తింటే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. ముఖ్యంగా క్యాప్సికంలో ఉండే లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు కళ్లను ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కళ్లను రక్షిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం కారణంగా కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు.

**గుండెకు మేలు చేస్తుంది..**

క్యాప్సికంను తింటే గుండె ఆరోగ్యానికి సైతం మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా ఉంటుంది. ముఖ్యంగా హైబీపీ ఉన్నవారు రోజూ క్యాప్సికంను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. క్యాప్సికంలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఫైబర్ ఉంటుంది. కనుక దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు రోజూ క్యాప్సికంను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా క్యాప్సికంతో అనేక లాభాలను పొందవచ్చు

# పదే పదే బాత్రూంకి వెళ్లాల్సి వస్తుందా..? ఈ సమస్య నుంచి ఎలా బయటపడాలంటే..?



తరచుగా మూత్ర విసర్జన అనేది ఒక సాధారణ సమస్య. కానీ, కొందరు మూత్ర విసర్జనకు వెళ్లి వచ్చిన కొద్దిసేపటికే మళ్లీ వచ్చినట్లుగా అనిపిస్తుంటుంది. కానీ, ఇది సాధారణమైన విషయం మాత్రం కాదు. ఇది ఓవర్ యాక్టివ్ బ్లాడర్ అనే ఆరోగ్య సమస్య కావొచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. తరచుగా మూత్ర విసర్జన అనేది ఒక సాధారణ సమస్య. కానీ, కొందరు మూత్ర విసర్జనకు వెళ్లి వచ్చిన కొద్దిసేపటికే మళ్లీ వచ్చినట్లుగా అనిపిస్తుంటుంది. కానీ, ఇది సాధారణమైన విషయం మాత్రం కాదు. ఇది ఓవర్ యాక్టివ్ బ్లాడర్-అనే ఆరోగ్య సమస్య కావొచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. మూత్రాశయంలో చాలా తక్కువ మూత్రం స్టోర్ అయినా.. మళ్లీ మళ్లీ మూత్రం విసర్జనకు వెళ్లాలనిపిస్తుంది. ఈ సమస్యతో పగలు, రాత్రి మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దాంతో రాత్రిళ్లు నిద్రాభంగం కలుకడంతో పాటు సామాజిక జీవితానికి, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది.

**ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ లక్షణాలు**

రోజుకు ఎనిమిది సార్లు కంటే ఎక్కువ.. రాత్రి రెండుసార్లు కన్నా ఎక్కువ బాత్రూంకి వెళ్లడం ఓవర్ యాక్టివ్ బ్లాడర్ లక్షణాలని వైద్యులు పేర్కొంటున్నారు. అకస్మాత్తుగా మూత్ర విసర్జన కోరికలు కలుగడం.. మూత్రాన్ని నియంత్రించలేకపోవడం, మలమూత్ర నియంత్రణ లోపం కూడా దాని లక్షణాలేనని పేర్కొంటున్నారు. ఈ సమస్య మూత్రాశయ కండరాల్లో అసాధారణ సంకోచం, వయస్సు పెరిగే కొద్దీ సమస్య పెరగడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన రుగ్మతలు (స్ట్రోక్, మల్టిపుల్ స్క్లెరోసిస్/స్పైనల్ కార్డ్ గాయం) కారణం కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. మధుమేహం, మలమూత్ర మార్గ సంబంధిత ఇన్ఫెక్షన్లు కాఫీ.. ఆల్కహాల్ లాంటివి ఎక్కువగా తీసుకోవడం, అధికంగా నీరు లేదంటే ఇతర ద్రవాలు తీసుకోవడం కారణాలుగా చెబుతున్నారు.

**నియంత్రణ ఇలా..**

ఈ సమస్య బారి నుంచి బయటపడేందుకు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కాఫీ, ఆల్కహాల్ మోతాదును తగ్గించాలి. రోజంతా నీరు పరిమితంగా తీసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు. నిద్రపోయే రెండుగంటల ముందు ద్రవ పదార్థాలు తీసుకోవడం మానేయాలని సూచిస్తున్నారు. మూత్ర విసర్జన అలవాటును సమయ పరిమితిలో ఉంచడం.. మూత్ర విసర్జన వ్యవధిని క్రమంగా పెంచుతూ రావాలని సూచిస్తున్నారు. పలు వ్యాయమాలు, ఫిజియోథెరపితో సమస్య నుంచి గట్టెక్కవచ్చని పేర్కొంటున్నారు. కెగెల్ వ్యాయామాలు మలమూత్ర నియంత్రణకు ఉపయోగపడతాయి. ఇవి పెల్విక్ కండరాలను బలంగా ఉంచుతాయని చెబుతున్నారు.

**వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి..?**

సమస్య ఎక్కువగా ఉంటే వైద్యుడిని సంద్రించి మందులు వాడడం వల్ల సమస్య తగ్గుతుంది. ప్రత్యేక సందర్భాల్లో శస్త్రచికిత్స, న్యూరోస్టిమ్యులేషన్, ఇతర చర్యలు పని చేయని సమయంలో.. న్యూరోమోడ్యులేషన్ పద్ధతులను అవలంభించవచ్చన్నారు. ఈ సమస్య నిద్ర, ఉద్యోగం, వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంటే.. మూత్ర విసర్జన సమయంలో మంట, రక్తం రావడం, తీవ్రమైన నొప్పి ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ సాధారణ ఆరోగ్య సమస్య లాంటిదే అయినా, దీన్ని నిర్లక్ష్యం చేస్తే రోజువారీ మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావితం చేస్తుంది. ఆరోగ్య నిపుణులను సంప్రదించి సలహాలు సూచనలు పాటిస్తే సమర్థవంతంగా సమస్య నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుందిరోజుకు ఎనిమిది సార్లు కంటే ఎక్కువ.. రాత్రి రెండుసార్లు కన్నా ఎక్కువ బాత్రూంకి వెళ్లడం ఓవర్ యాక్టివ్ బ్లాడర్ లక్షణాలని వైద్యులు పేర్కొంటున్నారు. అకస్మాత్తుగా మూత్ర విసర్జన కోరికలు కలుగడం.. మూత్రాన్ని నియంత్రించలేకపోవడం, మలమూత్ర నియంత్రణ లోపం కూడా దాని లక్షణాలేననిరచుగా మూత్ర విసర్జన అనేది ఒక సాధారణ సమస్య. కానీ, కొందరు మూత్ర విసర్జనకు వెళ్లి వచ్చిన కొద్దిసేపటికే మళ్లీ వచ్చినట్లుగా అనిపిస్తుంటుంది. కానీ, ఇది సాధారణమైన విషయం మాత్రం కాదు. ఇది ఓవర్ యాక్టివ్ బ్లాడర్ అనే ఆరోగ్య సమస్య

# టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టండి



ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టండిఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం సచివాలయంలో తైవాన్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ (టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వల్పకాలంలోనే టెక్స్‌టైల్ రంగంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగిందని, రాష్ట్ర పారిశ్రామిక జీఎస్‌వీఏ 2024-25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు. ఇందులో టెక్స్‌టైల్ రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు

# హైదరాబాద్‌లో బైండ్జ్ మరో డెలివరీ సెంటర్

BINDZ


ప్రముఖ ఫైనాన్షియల్ కన్సల్టింగ్ సంస్థ బైండ్జ్.. భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో తమ రెండో డెలివరీ సెంటర్‌ను ప్రారంభించింది. ఆఫ్‌షోర్ ఫైనాన్షియల్ అడ్వైజరీ, కైంప్లైయెన్స సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొన్ని ఇక్కడ మరో సెంటర్‌ను నెలకొల్పినట్టు కంపెనీ ఎండీ, సీఈవో శిరీష్ కొరడా తెలిపారు. ప్రముఖ ఫైనాన్షియల్ కన్సల్టింగ్ సంస్థ బైండ్జ్.. భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో తమ రెండో డెలివరీ సెంటర్‌ను ప్రారంభించింది. ఆఫ్‌షోర్ ఫైనాన్షియల్ అడ్వైజరీ, కైంప్లైయెన్స సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొన్ని ఇక్కడ మరో సెంటర్‌ను నెలకొల్పినట్టు కంపెనీ ఎండీ, సీఈవో శిరీష్ కొరడా తెలిపారు. జాతీయ వృద్ధితోపాటు ప్రపంచస్థాయిలో కొనసాగుతున్న ప్రయాణంలో మరో కీలక మైలురాయిగా నిలుస్తున్నదన్నారు. నగరంలో అద్భుతమైన నైపుణ్యాలు కలిగిన సిబ్బంది ఉండటంతోపాటు బలమైన మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక కనెక్టివిటీతో మా భవిష్యత్తు వృద్ధికి తోడ్పడే కీలక అంశాలని ఆయన పేర్కొన్నారు

# మహీంద్రా సరికొత్త మాడల్



ప్రారంభ ధర రూ.8.94 లక్షలు ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా..రాష్ట్ర మార్కెట్లోకి ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో రెవెక్స్ మాడల్‌ను విడుదల చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.8.94 లక్షల నుంచి రూ.12.99 లక్షల గరిష్ఠ ధరల్లో లభించనున్నది. ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా..రాష్ట్ర మార్కెట్లోకి ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో రెవెక్స్ మాడల్‌ను విడుదల చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.8.94 లక్షల నుంచి రూ.12.99 లక్షల గరిష్ఠ ధరల్లో లభించనున్నది.పది లక్షల లోపు ధర కలిగిన ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 26 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 4 స్పీకర్లు, 35 స్టాండర్డ్ ఫీచర్లు, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, సింగిల్-పాన్ సన్‌రూఫ్, రిమోట్ కీలెస్ ఎంట్రీ వంటి ఫీచర్స్‌తో తయారు చేసింది

# బీవోబీ లాభం రూ.4,541 కోట్లు




ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.4,541 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,458 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం 1.9 శాతం వృద్ధిని కనబరిచింది. ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.4,541 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,458 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం 1.9 శాతం వృద్ధిని కనబరిచింది.బ్యాంక్ ఆపరేటింగ్ మార్జిన్ ఏడాది ప్రాతిపదికన 15 శాతం ఎగబాకి రూ.8,236 కోట్లకు చేరుకున్నది. అయినప్పటికీ బ్యాంక్‌నకు వడ్డీల మీద వచ్చే ఆదాయం 1.4 శాతం తగ్గి రూ.11,435 కోట్లకు పరిమితమైంది. సమీక్షకాలంలో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.88 శాతం నుంచి 2.28 శాతానికి దిగొరాగా, నికర ఎన్‌పీఏ 0.60 శాతంగా నమోదైంది

# తగ్గిన భారత్ ఫారెక్స్ నిల్వలు.. పెరిగిన బంగారం నిల్వలు..!



జులై 18తో ముగిసిన వారంలో భారత దేశ విదేశీ మారక నిల్వలు 1.183 బిలియన్ డాలర్లు తగ్గి 695.489 బిలియన్లకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ డేటా తెలిపింది. గతవారంలో మొత్తం నిల్వలు 3.064 బిలియన్లు తగ్గి 696.672 బిలియన్లకుచేరుకున్నాయని పేర్కొంది. జులై 18తో ముగిసిన వారంలో భారత దేశ విదేశీ మారక నిల్వలు 1.183 బిలియన్ డాలర్లు తగ్గి 695.489 బిలియన్లకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ డేటా తెలిపింది. గతవారంలో మొత్తం నిల్వలు 3.064 బిలియన్లు తగ్గి 696.672 బిలియన్లకు చేరుకున్నాయని పేర్కొంది. సెప్టెంబర్ 2024 చివరి నాటికి ఈ నిల్వలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.885 బిలియన్లకు చేరిన విషయం తెలిసిందే. శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. విదేశీ మారక నిల్వలలో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు జూలై 18తో ముగిసిన వారంలో 1.201 బిలియన్లు తగ్గి 587.609 బిలియన్లకు చేరుకున్నాయి.

# లక్షల కోట్లు.. ఒక్కరోజే సెన్సెక్స్ 721 పాయింట్లు పతనం



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో నష్టాలపాలయ్యాయి. దీంతో కేవలం రెండు రోజుల్లోనే మదుపరుల సంపద దాదాపు రూ.9 లక్షల కోట్లు హరించుకుపోయింది. శుక్రవారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.08 పాయింట్లు లేదా 0.88 శాతం పడిపోయి నెల రోజుల కనిష్ఠాన్ని తాకుతూ 81,463.09 వద్ద స్థిరపడింది.రూ.8.67 లక్షల కోట్లు.. ఒక్కరోజే సెన్సెక్స్ 721 పాయింట్లు పతనంరెండు రోజుల్లో మదుపరులు నష్టపోయిన సంపదభారీగా క్షీణించిన దేశీయ స్టాక్ మార్కెట్లుఅమ్మకాల ఒత్తిడిలో ఆర్థిక, ఐటీ, చమురు రంగాల షేర్లువ: దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో నష్టాలపాలయ్యాయి. దీంతో కేవలం రెండు రోజుల్లోనే మదుపరుల సంపద దాదాపు రూ.9 లక్షల కోట్లు హరించుకుపోయింది. శుక్రవారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.08 పాయింట్లు లేదా 0.88 శాతం పడిపోయి నెల రోజుల కనిష్ఠాన్ని తాకుతూ 81,463.09 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 786.48 పాయింట్లు దిగజారింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 225.10 పాయింట్లు లేదా 0.90 శాతం కోల్పోయి నెల రోజుల కనిష్ఠ స్థాయిని సూచిస్తూ 24,837 వద్ద నిలిచింది. గురువారం సెన్సెక్స్ 542.47 పాయింట్లు, నిఫ్టీ 157.80 పాయింట్లు పడిపోయాయి.సెల్లింగ్ ప్రెషర్‌తో.. మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేయడంతో ఆర్థిక, ఐటీ, చమురు-గ్యాస్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొన్నది. దీనికితోడు విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో మార్కెట్లు మరింతగా నష్టపోయాయని తాజా ట్రేడింగ్ సరళిని ఈక్విటీ విపణుల్లోని నిపుణులు విశ్లేషిస్తున్నారు.రంగాలవారీగా.. యుటిలిటీస్, పవర్, చమురు-గ్యాస్, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, మెటల్ రంగాల షేర్లు 2.37 శాతం నుంచి 1.64 శాతం వరకు నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్‌లో నమోదైన సంస్థల్లో బజాజ్ ఫైనాన్స్ షేర్ విలువ గరిష్ఠంగా 4.73 శాతం పడిపోయింది. క్యూ1 ఆర్థిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు పెట్టుబడులకు ఆసక్తి చూపలేదు. పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, టాటా మోటర్స్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్ల విలువ కూడా పెద్ద ఎత్తునే దిగజారింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.88 శాతం, మిడ్‌క్యాప్ 1.46 శాతం చొప్పున క్షీణించాయి.


**రూ.8,67,407 కోట్లు ఆవిరి**

గత రెండు రోజుల్లో స్టాక్ మార్కెట్లలో నమోదైన నష్టాలు.. లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపదను ఆవిరి చేశాయి. వరుసగా గురు, శుక్రవారాల్లో సెన్సెక్స్ 1,263.55 పాయింట్లు, నిఫ్టీ 382.90 పాయింట్లు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బీఎస్ఈ నమోదిత ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల మార్కెట్ విలువ రూ.8,67,406.75 కోట్లు హరించుకుపోయి రూ.4,51,67,858.16 కోట్ల (5.22 ట్రిలియన్ డాలర్ల)కు పరిమితమైంది. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) గడిచిన రెండు రోజుల్లో రూ.4,500 కోట్లకుపైగా పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం గమనార్హం.

**క్రమేణా క్షీణిస్తున్న ఫారెక్స్ నిల్వలు**

దేశంలో విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు ఈ నెల 18తో ముగిసిన వారం రోజుల్లో మరో 1.183 బిలియన్ డాలర్లు క్షీణించాయి. దీంతో 695.489 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని ఆర్బీఐ శుక్రవారం ప్రకటించింది. అంతకుముందు వారం కూడా 3.064 బిలియన్ డాలర్లు పడిపోయాయి

# యూపీఐ చెల్లింపులు రూ.80 వేల కోట్లు




ఒక్క రోజులో జరిగే లావాదేవీల విలువ ఇదీ దేశంలో డిజిటల్ లావాదేవీలు రోజు రోజుకూ జోరందుకుంటున్నాయి. ప్రస్తుతం ఐదు రూపాయల కొత్తిమీరకు, రూ.ఐదు వేల షాపింగ్‌కు, లక్ష రూపాయల బంగారం కొనుగోలుకు కూడా యూపీఐ ద్వారానే చెల్లిపులు జరుగుతున్నాయి. దేశంలో డిజిటల్ లావాదేవీలు రోజు రోజుకూ జోరందుకుంటున్నాయి. ప్రస్తుతం ఐదు రూపాయల కొత్తిమీరకు, రూ.ఐదు వేల షాపింగ్‌కు, లక్ష రూపాయల బంగారం కొనుగోలుకు కూడా యూపీఐ ద్వారానే చెల్లిపులు జరుగుతున్నాయి. ఇప్పుడు ఎవరి పర్సులో చూసినా డెబిట్, క్రెడిట్ కార్డులే తప్ప నగదు అంతగా కనిపించడం లేదు. ఈ ఏడాది జూన్ నాటికి దేశంలో రోజువారీ యూపీఐ లావాదేవీల సగటు 61.3 కోట్లు దాటిపోయింది. వాటి విలువ రూ.80 వేల కోట్లు. 2027 నాటికి రోజువారీ యూపీఐ లావాదేవీల సంఖ్య 100 కోట్లకు చేరుకుంటుందని నిపుణుల అంచనా. ప్రస్తుతం యూపీఐ లావాదేవీల్లో తెలంగాణ నాలుగో స్థానంలో నిలిచింది. ఎన్‌పీసీఐ డాటా ప్రకారం.. జూన్ నాటికి మహారాష్ట్ర, కర్ణాటక, యూపీ వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

**రూ.80 వేల కోట్లకు పెరిగిన విలువ**

2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రోజుకు 60 నుంచి 61.3 కోట్ల చొప్పున ప్రతి నెలలో 1,800 కోట్లకుపైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. 2017 జూన్‌లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది జూన్ నాటికి అది 1,750 రెట్లు పెరిగి 61.3 కోట్లకు చేరింది. ఇదే సమయంలో రోజువారీ యూపీఐ లావాదేవీల విలువ రూ.80 వేల కోట్లకు పెరిగింది.

**అగ్రస్థానంలో మహారాష్ట్ర**

ఎన్‌పీసీఐ డాటా ప్రకారం.. ఈ ఏడాది జూన్ నాటికి యూపీఐ లావాదేవీల్లో మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ వరుసగా తొలి 4 స్థానాల్లో నిలువగా.. కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ రూ.47.78 కోట్ల లావాదేవీలతో చిట్టచివరన ఉన్నది. గత నెల మహారాష్ట్రలో రూ.2,11,433.62 కోట్ల విలువైన 1,741.88 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఇది జూన్‌లో దేశవ్యాప్తంగా జరిగిన మొత్తం యూపీఐ లావాదేవీల సంఖ్యలో 9.47 శాతానికి, విలువలో 8.80 శాతానికి సమానం. ఇదే సమయంలో తెలంగాణ వ్యాప్తంగా రూ.1,18,822.08 కోట్ల విలువైన 738.37 మిలియన్ల లావాదేవీలు జరిగినట్టు ఎన్‌పీసీఐ వెల్లడించింది.

**సాధారణ పరిమితి రోజుకు రూ.లక్ష**

సాధారణ వినియోగదారులు యూపీఐ ద్వారా రోజుకు 20 లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. ఆ లావాదేవీల మొత్తం విలువ రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు ఉండొచ్చు

# త్వరలో కొత్త బ్యాంకులు?.. 2014 తర్వాత మళ్లీ బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయనున్న ఆర్బీఐ




దేశంలో కొత్త బ్యాంకులు రాబోతున్నాయి. దశాబ్దకాలం తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మళ్లీ బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి దోహదపడేలా బ్యాంకింగ్ రంగ విస్తరణపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ చర్చిస్తున్నట్టు చెప్తున్నారు. ఇందులోభాగంగానే 2014 తర్వాత మరోసారి నూతన బ్యాంకుల కోసం ఆర్బీఐ లైసెన్సులు ఇచ్చే వీలుందని ఓ కథనంలో బ్లూంబర్గ్ పేర్కొన్నది. దేశంలో కొత్త బ్యాంకులు రాబోతున్నాయి. దశాబ్దకాలం తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మళ్లీ బ్యాంకింగ్ లైసెన్సులను జారీ చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి దోహదపడేలా బ్యాంకింగ్ రంగ విస్తరణపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ చర్చిస్తున్నట్టు చెప్తున్నారు. ఇందులోభాగంగానే 2014 తర్వాత మరోసారి నూతన బ్యాంకుల కోసం ఆర్బీఐ లైసెన్సులు ఇచ్చే వీలుందని ఓ కథనంలో బ్లూంబర్గ్ పేర్కొన్నది. అయితే అటు ఆర్థిక శాఖ నుంచిగానీ, ఇటు ఆర్బీఐ నుంచిగానీ దీనిపై ఎలాంటి స్పందనా రాలేదు. కానీ ఈ వార్తల ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్లలో మాత్రం కనిపించింది. నష్టాల నుంచి బ్యాంకింగ్ షేర్లు కాస్త కోలుకోగలిగాయి. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు జీడీపీలో బ్యాంక్ ఫండింగ్ దాదాపు 130 శాతానికి పెరగాల్సిన అవసరం కనిపిస్తున్నది. ప్రస్తుతం ఇది 56 శాతంగానే ఉన్నది. అందుకే బ్యాంకింగ్ సేవల విస్తరణ అనివార్యంగా కేంద్రం, ఆర్బీఐలకు తోస్తున్నది.

**ఇదీ సంగతి..**

బ్యాంకుల ఏర్పాటుకు ముందుకు వచ్చే బడా సంస్థలకు షేర్‌హోల్డింగ్‌పై ఆంక్షలతో లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకొనేందుకు అనుమతించే అవకాశాలున్నట్టు సమాచారం. అలాగే ఇప్పుడున్న బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లను పూర్తిస్థాయి బ్యాంకులుగా సేవలందించేలా ప్రోత్సహించాలని కూడా కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు చెప్తున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో విదేశీ మదుపరుల వాటాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్టూ తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ వాటా 20 శాతానికి మించరాదు. ఈ స్థాయికి పెరగాలన్నా ప్రభుత్వ అనుమతి కావాల్సిందే. నిజానికి బ్యాంకింగ్ లైసెన్సులకు దరఖాస్తు పెట్టుకోవడానికి వీల్లేకుండా భారీ వ్యాపార, పారిశ్రామిక సంస్థలపై 2016లోనే మోదీ సర్కారు నిషేధం విధించింది. అయితే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే ఆంక్షలతో కూడిన అనుమతులు వస్తాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకింగ్ ప్రయోజనాల దుర్వినియోగం, దివాలా వంటి ప్రమాదాలు పొంచి ఉండటమే ఇందుకు కారణమని అంటున్నారు.

**బ్యాంకుల విలీనం**

చిన్న బ్యాంకులను విలీనం చేసి పెద్ద బ్యాంకులను ఏర్పాటు చేస్తే లాభదాయకంగా ఉంటుందన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. దీంతో మరికొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా బ్యాంకులు ఇతర బ్యాంకుల్లో కలిసిపోయాయి. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లోగల కొన్ని ఎన్‌బీఎఫ్‌సీలను పూర్తిస్థాయి బ్యాంకింగ్ సర్వీసుల్లోకి వచ్చేలా ప్రోత్సహించాలని కేంద్రం చూస్తున్నది. బ్లూంబర్గ్ వివరాల ప్రకారం భారత్ తరఫున ప్రస్తుతం ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీలు మాత్రమే ఆస్తులపరంగా ప్రపంచంలోని టాప్-100 బ్యాంకుల్లో ఉన్నాయి

# టాప్‌గేర్‌లో ఈవీల విక్రయాలు.. జూన్‌లో 28 శాతం వృద్ధి



ఫాడా వెల్లడి దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తున్నది. గత నెలలో దేశీయంగా 1.80 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తున్నది. గత నెలలో దేశీయంగా 1.80 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన వాహనాలతో పోలిస్తే 28.60 శాతం అధికమని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్ల అసోసియేషన్ (ఫాడా) తాజాగా వెల్లడించింది. ఈ-ప్యాసింజర్ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది. ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన అమ్మకాలు 7,323 యూనిట్ల నుంచి 13,178 యూనిట్లకు చేరుకున్నాయి. మొత్తం వాహన విక్రయాల్లో ప్యాసింజర్ వాహనాల వాటా 4.4 శాతానికి ఎగబాకిందిఅలాగే 60, 550 యూనిట్ల ఎలక్ట్రిక్ త్రి-చక్ర వాహనాలు కాగా, 1,05,355 యూనిట్ల ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కమర్షియల్ వాహనాలు ఏడాది ప్రాతిపదికన రెండింతలు పెరిగి 1,146 యూనిట్లకు చేరుకున్నాయి. పెట్రోల్ ధరలు గరిష్ఠ స్థాయిలో ఉండటంతో వాహన కొనుగోలుదారులు ఈవీలపై ఆసక్తి చూపుతున్నారని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక స్కీంలు కూడా ఆకట్టుకుంటున్నాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. చార్జింగ్ స్టేషన్లు అత్యధికంగా ఏర్పాటుకావడంతో చార్జింగ్ ఇబ్బందులు కూడా లేకుండా పోయాయన్నారు

# స్పోర్ట్స్

## టీమ్?ఇండియాకు షాక్- ఐదో టెస్ట్?కు పంత్ దూరం



### ఇంగ్లాండ్?తో ఐదో టెస్టు- రిషభ్? పంత్ దూరం

మాంచెస్టర్ వేదికగా జరిగిన్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ గాయపడిన టీమ్?ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. ఆ విషయాన్ని బీసీసీఐ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. తన కుడి కాలుకు ఫ్యాక్చర్ కావడం వల్లే ఐదో టెస్టులో పంత్ ఆడడం లేదని వెల్లడించింది. అతడి స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్ బ్యాటర్ జగదీశన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపింది. అయితే నాలుగో టెస్టులో తొలి రోజు బ్యాటింగ్ చేస్తుండగా రిషభ్ గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ చేసేందుకు ప్రయత్నించగా, బంతి నేరుగా పాదానికి బలంగా తగిలింది. దీంతో స్టేడియంలోనే బాధతో పంత్ విలవిలలాడాడు. 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. నాలుగో టెస్ట్?కు దూరమవుతాడని అంతా అనుకున్నారు. కానీ గాయం వేధిస్తున్నప్పటికీ రెండో రోజు బరిలోకి దిగాడు. హాఫ్ సెంచరీ (54) బాదాడు. అయితే గాయం వల్ల పంత్ కీపింగ్ చేయలేదు. అతడికి సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ధ్రువ్‌జురెల్ వికెట్? కీపింగ్ చేశాడు. నాలుగో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా రిషభ్ బ్యాటింగ్‌కు దిగలేదు. గాయం పెద్దది కావడంతో అతడు మ్యాచ్ నుంచి వైదొలిగినట్లు బీసీసీఐ పేర్కొంది. బీసీసీఐ మెడికల్ టీమ్ పంత్ ఆరోగ్య పురోగతిని నిరంతం పర్యవేక్షిస్తూనే ఉందని కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అతడు తొందరగా జట్టులోకి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఐదు టెస్ట్?కు పంత్ దూరమవ్వడంపై కోచ్ గౌతమ్ గౌంభీర్ స్పందించాడు. కాలికి గాయంతోనే పంత్ బ్యాటింగ్ చేశాడని, అతణ్ని ఎంత పొగిడినా తక్కువేనని అన్నాడు. రాబోయే తరాలు ఇలాంటి ఇన్నింగ్స్‌ల గురించి చర్చించుకుంటాయని పేర్కొన్నాడు. పంత్ మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో ఇలా గాయపడడం చాలా దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. అతడు తొందరగా కోలుకొని త్వరగా జట్టులోకి చేరతాడని ఆశిస్తున్నానని, టెస్టు క్రికెట్‌లో రిషబ్ చాలా విలువైన ఆటగాడంటూ మ్యాచ్ అయ్యాక గంభీర్ మాట్లాడాడురు. కాగా, మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. రవీంద్ర జడేజా (107లి), వాషింగ్టన్ సుందర్ (101లి) అసాధారణ ఆటతో మ్యాచ్‌ను డ్రాగా ముగిసేలా చేసారు. అంతకుముందు శుభమన్ గిల్ (103) శతకం బాదేశాడు. కేఎల్ రాహుల్ (90) త్రుటిలో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. అయితే నాలుగో మ్యాచ్ డ్రాతో ప్రస్తుతం 2-1 తేడాతో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఐదో టెస్టు ఈనెల 31న లండన్‌లోని ఓవల్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ 2-2 తేడాతో ముగియనుంది.



## డ్రాగా ముగిసిన ఇండియా-ఇంగ్లాండ్ నాలుగో టెస్ట్
## సెంచరీలు చేసిన గిల్?, జడేజా, సుందర్?

### ఇండియా- ఇంగ్లాండ్? నాలుగో టెస్ట్ డ్రా - సెంచరీలు చేసిన గిల్?, జడేజా, వాషింగ్టన్ సుందర్?- ప్లేయర్ ఆఫ ది మ్యాచ్?గా బెన్ స్టోక్స్?

ఇండియా-ఇంగ్లాండ్ మధ్య జరిగిన నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఓటమి అంచుల్లో ఉన్న భారత్ జట్టును గిల్?, జడేజా, సుందర్?, కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడి గట్టెక్కించారు. అయితే ఈ టెస్ట్?లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?గా ఇంగ్లాండ్ కెప్టెన్? బెన్ స్టోక్స్ నిలిచారు. స్టోక్స్ తొలి ఇన్నింగ్స్?లో బ్యాట్?తో 141 పరుగులు చేశాడు. బంతితో 5 వికెట్లు తీశాడు. ఇక రెండో ఇన్నింగ్స్?లో ఒక వికెట్ తీశాడు.



#### అద్భుత పోరాటం చేసిన ఇండియా

తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 358 పరుగులకు, ఇంగ్లాండ్ 669 పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే. దీనితో భారత్? 137 పరుగులు మేర వెనుకబడింది. మాంచెస్టర్? టెస్ట్ ఐదో రోజు ఆట మొదలయ్యాక, కేఎల్ రాహుల్? 90 పరుగులు వద్ద ఔటయ్యాడు. స్టోక్స్? వేసిన ఓవర్?లో రాహుల్ వికెట్ల ముందు దొరికిపోయాడు. తరువాత భారత కెప్టెన్? శుభ్?మన్ గిల్ 228 బంతుల్లో సెంచరీ చేశాడు. ఈ సిరీస్?లో అతనికిది నాలుగో సెంచరీ కావడం గమనార్హం. దీనితో బ్రాడ్?మన్? (4), సునీల్? గవాస్కర్ (4) తర్వాత ఒక సిరీస్?లో అత్యధిక సెంచరీలు చేసిన కెప్టెన్?గా గిల్? నిలిచాడు. వాస్తవానికి ఈ టెస్ట్ సిరీస్?లో గిల్? ఏకంగా 700కు పైగా పరుగులు చేశాడు. కానీ సెంచరీ చేసిన కొద్ది సేపటికే 103 పరుగుల వద్ద నాలుగో వికెట్?గా గిల్? వెనుదిరిగాడు.

జస్ట్ మిస్?

తరువాత క్రీజ్?లోకి వచ్చిన రవీంద్ర జడేజా త్రుటిలో ఔట్ కాకుండా తప్పించుకున్నాడు. జడేజా ఇచ్చిన క్యాచ్?ను స్లిప్?లో ఉన్న రూట్ అందుకోలేకపోయాడు. దీనితో భారత అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. తరువాత జడేజా, సుందర్?లు నిలకడగా ఆడడం మొదలుపెట్టారు. దీనితో ఇంగ్లాండ్ ప్లేయర్లు తమ నోటికి పనిచెప్పడం ప్రారంభించారు. కానీ భారత్ ఆటగాళ్లు ఏమాత్రం వెరవకుండా క్రీజులో పాతుకుపోయారు. ఈ క్రమంలోనే వాషింగ్టన్ సుందర్? 116 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. ఆ వెంటనే రవీంద్ర జడేజా కూడా హాఫ్? సెంచరీ కొట్టాడు. అలాగే ఇద్దరూ నిలకడగా ఆడుతూ మ్యాచ్?ను డ్రా దిశగా తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే జడేజా సిక్స్ కొట్టి సెంచరీ (103 పరుగులు) పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే వాషింగ్టన్ సుందర్? టెస్టుల్లో తన తొలి సెంచరీ(101 పరుగులు) ని సాధించాడు. దీనితో భారత్? స్కోర్ 425/4కి చేరుకుంది. అయితే సుందర్ సెంచరీ చేసిన తర్వాత మ్యాచ్ డ్రాగా ముగిసినట్లు అంపైర్లు ప్రకటించారు. మ్యాచ్ ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇంకా 10 ఓవర్లు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను డ్రా చేసుకునేందుకు ఇరుజట్లు అంగీకరించాయి.

## చరిత్ర సృష్టించిన గిల్- ఏకైక క్రికెటర్?గా ఆల్?టైమ్ రికార్డ్!
### భారత్ ఇంగ్లాండ్ టెస్టు సిరీస్- గిల్ అరుదైన ఘనత



టీమ్ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ అరుదైన ఘనత సాధించాడు. ఇంగ్లాండ్?తో జరుగుతున్న మాంచెస్టర్? టెస్టు రెండో ఇన్నింగ్స్?లో గిల్ సెంచరీ సాధించాడు. దీంతో క్రికెట్ దిగ్గజాలు సునీల్ గావస్కర్, డాన్ బ్రాడ్?మన్ సరసన చేరాడు. తాజా సెంచరీతో ఓ ద్వైపాక్షిక టెస్టు సిరీస్?లో అత్యధిక సెంచరీలు బాదిన కెప్టెన్?గా గావస్కర్, బ్రాడ్?మన్ రికార్డును సమం చేశాడు. ఈ సిరీస్?లో గిల్?కు ఇది నాలుగో సెంచరీ కావడం విశేషం. తొలి టెస్టులో శతకం బాదగా, ఎడ్జ్?బాస్టన్ టెస్టులో (269 పరుగులు, 161 పరుగులు) రెండు సెంచరీలు నమోదు చేశాడు.

కెప్టెన్‌గా టెస్ట్ సిరీస్‌లో అత్యధిక సెంచరీలు


4 - డాన్ బ్రాడ్‌మాన్ భారత్, 1947/48 4 - సునీల్ గావస్కర్ వెస్టిండీస్, 1978/79 4 - శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్, 2025 అలాగే ఈ సిరీస్?లో నిలకడగా రాణిస్తున్న గిల్, ఇప్పటికే 700 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో ఓ టెస్టు సిరీస్?లో 700 పరుగుల మార్క్ అందుకున్న భారత మూడో బ్యాటర్?గా గిల్ అరుదైన ఘనత సాధించాడు. గిల్ కంటే ముందు గావస్కర్ రెండుసార్లు, యశస్వీ జైస్వాల్ ఒకసారి ఈ మార్క్ అందుకున్నారు. అలాగే ఇంగ్లాండ్ గడ్డపై 700 పై చిలుకు పరుగులు చేసిన ఏకైక ఆసియా బ్యాటర్?గానూ రికార్డ్ కొట్టాడు.

భారత్? తరఫున టెస్టు సిరీస్‌లో 700o పరుగులు సాధించిన బ్యాటర్లు

774 పరుగులు - సునీల్ గావస్కర్ వింటర్ ఐలాండ్, 1971 732 పరుగులు - సునీల్ గావస్కర్ % వింటర్ ఐలాండ్, 1978/79 712 పరుగులు - యశస్వీ జైస్వాల్ ఇంగ్లాండ్, 2024 703 పరుగులు - శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్, 2025 కాగా, ప్రస్తుత సిరీస్?లో గిల్ ఇప్పటివరకు 8 ఇన్నింగ్స్?ల్లో 90.25 యావరేజ్?తో 722 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి. ఓ డబుల్ సెంచరీ కూడా ఉంది. అయితే ఈ సిరీస్?లో ఇంకో మ్యాచ్ ఉండడంతో గిల్ గావస్కర్ 774 పరుగుల రికార్డ్?ను అధిగమించే అవకాశం ఉంది.

# మరో ఉదయం మూవీ

## రంగస్థలం.. 7 ఏళ్ల వెయిటింగ్ కి ఎండ్ కార్డ్..!



రామ్ చరణ్ సుకుమార్ కాంబోలో వచ్చిన రంగస్థలం సినిమా సెన్సేషనల్ హిట్ అయ్యింది. 2018లో రిలీజైన ఈ సినిమా మెగా ఫ్యాన్స్ ని మాత్రమే కాదు సినీ లవర్స్ ని అలరించింది. చిట్టి బాబుగా చరణ్ అభినయం అదిరిపోయింది. ఈ సినిమా టైం లో సుకుమార్ కి ఎందుకు రంగస్థలం పాన్ ఇండియా రిలీజ్ ఆలోచన రాలేదో కానీ.. కచ్చితంగా రంగస్థలం పాన్ ఇండియా రిలీజైతే సంచలనాలు సృష్టించే ఛాన్స్ ఉండేది.

### సుకుమార్ బాలీవుడ్ మాస్..

ఐతే రంగస్థలం డబ్బింగ్ వెర్షన్ ఆడియన్స్ ని అలరించింది. ఆ సినిమాతోనే సుకుమార్ అంటే ఏంటో హిందీ ఆడియన్స్ కి తెలిసింది. ఇక పుష్ప రెండు భాగాలతో సుకుమార్ తన రేంజ్ ఏంటన్నది చూపించాడు. పుష్ప సినిమాతో సుకుమార్ బాలీవుడ్ మాస్ డైరెక్టర్ ఇమేజ్ దక్కించుకున్నాడు. అతని టేకింగ్, డైరెక్షన్, క్యారెక్టర్స్ అన్ని కూడా బీ టౌన్ ఆడియన్స్ కి బాగా ఎక్కేశాయి. అందుకే పుష్ప రాజ్ వేషధారణలో మన సౌత్ ఆడియన్స్ కన్నా నార్త్ సైడ్ ఫ్యాన్స్ ట్రెండింగ్ లో ఉన్నారు. ఐతే సుకుమార్ చేసిన రంగస్థలం సినిమా హిందీ వెర్షన్ ఇప్పటివరకు టెలివిజన్ ప్రీమియర్స్ పడలేదు. సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యింది. అయినా కూడా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు ఆ సినిమా రాలేదు. దాని వెనక రీజన్స్ ఏంటన్నది తెలియదు కానీ ఫైనల్ గా రంగస్థలం సినిమాను బాలీవుడ్ స్మాల్ స్క్రీన్ పై రిలీజ్ చేస్తున్నారు.

### బుల్లితెర లోరంగస్థలం..

గోల్డ్ మైన్స్ ఛానెల్ లో రంగస్థలం సినిమా ప్రీమియర్స్ పడనున్నాయి. ఆగష్టు 24 ఆదివారం రంగస్థలం బుల్లితెర లో రిలీజ్ అవుతుంది. హిందీ ఆడియన్స్ కి ఈ సినిమా స్మాల్ స్క్రీన్ టెలికాస్ట్ సూపర్ జోష్ అందిస్తుంది. రాం చరణ్ నటన, సుకుమార్ డైరెక్షన్, దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అన్నీ కలిసి రంగస్థలం సినిమాను టాప్ లెవెల్ లో నిలబెట్టాయి. రంగస్థలం సినిమాతోనే నటుడిగా చరణ్ తన కెపాసిటీ చూపించాడు. ఈ సినిమా అసలైతే ట్రిపుల్ ఆర్ ముందే హిందీ స్మాల్ స్క్రీన్ పై రావాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల కుదరలేదు. ఫైనల్ గా ఆగష్టు థర్డ్ వీక్ టెలికాస్ట్ అవుతుంది. సో నార్త్ సైడ్ చరణ్ ఫ్యాన్స్ కి ఇదొక గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు.

## మరోసారి అనసూయపై ట్రోల్స్..



బుల్లితెర యాంకర్ గా కెరీర్ ను మొదలుపెట్టి ఆ తర్వాత నటిగా మారి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు అనసూయ భరద్వాజ్. అనసూయ అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. అటు బుల్లితెరపై, ఇటు వెండితెరపై సంచనాలు క్రియేట్ చేస్తున్న అనసూయపై సోషల్ మీడియాలో భారీగా నెగిటివిటీ వస్తూ ఉంటుంది. గతంలో ఆమె విజయ్ దేవరకొండపై చేసిన పోస్ట్ ఎంతటి వివాదమైందో తెలిసిందే.

బిజీ లైఫ్ లో అనసూయ

యాంకరింగ్, యాక్టింగ్ లో బిజీగా ఉన్న అనసూయ ఎప్పుడూ ఆడియన్స్ దృష్టిని ఆకట్టుకుంటూనే ఉంటారు. జబర్దస్త్ షో తో బాగా ఫేమస్ అయిన అనసూయ బుల్లితెరకు గ్లామర్ ను పరిచయం చేశారు. ఆ తర్వాత క్షణం, రంగస్థలం, పుష్ప, పుష్ప2 సినిమాల్లో నటించి నటిగా తనదైన ముద్ర వేసుకున్నారు. రీసెంట్ గా కిర్రాక్ బాయ్స్, ఖిలాడీ గర్ల్స్ లాంటి షో ల తో బుల్లితెరకు రీఎంట్రీ ఇచ్చిన అనసూయ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన విషయంలో వచ్చే నెగిటివిటీ, ట్రోలింగ్స్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

30 లక్షల మందిని బ్లాక్ చేశా

సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే తన పోస్టులకు ఎవరైనా అభ్యంతరకరంగా కామెంట్ చేస్తే వెంటనే బ్లాక్ చేస్తానని, ఇప్పటివరకు తాను సుమారు 30 లక్షల మందిని బ్లాక్ చేసి ఉంటానని చెప్పారు. రియాక్ట్ అయ్యి అయ్యి ఇక భరించలేకపోయానని, అందుకే ఇక నా ప్రపంచంలో నువ్వు లేవు, నా లైఫ్ లో ఇక నువ్వు లేవనుకుని బ్లాక్ చేశానంటూ అనసూయ చెప్పారు.

అలా ఎలా చేస్తావని ట్రోల్స్

అనసూయ చేసిన ఆ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే ఆమె వ్యాఖ్యలను పోస్ట్ చేస్తూ నెటిజన్లు దాన్ని కూడా ట్రోల్ చేస్తున్నారు. అనసూయకు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోవర్లు కేవలం 20 లక్షలు మాత్రమే అయినప్పుడు తానెలా 30 లక్షల మందిని బ్లాక్ చేసిందంటూ కామెంట్స్ చేస్తుంటే మరికొందరైతే నువ్వింకా ఆ స్టేజ్ కు రాలేదని కామెంట్స్ చేస్తున్నారు. చాలా మందిని బ్లాక్ చేశానని కాకుండా పర్టిక్యులర్ గా నెంబర్ చెప్పి మరోసారి ట్రోల్ అవాల్సిన పనేముందని అంటున్నారు.

### వ్యక్తిగా అయినా గౌరవించండి

కాగా ఈ ట్రోల్స్ ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి రెస్పాండ్ అవుతూ, ఇతరులపై కామెంట్ చేయడం చాలా ఈజీగానే ఉంటుంది. కానీ ఒక్కసారి ఆమె వైపు నుంచి కూడా ఆలోచించాలని, ఆమె చెప్పిన నెంబర్ నిజం కాకపోయినా ఆమె ఎదుర్కొంటున్న నెగిటివిటీ మాత్రం నిజమేనని, కనీసం ఆమెకు మనం ఓ వ్యక్తిగా అయినా గౌరవమిస్తే బావుంటుందని, ప్రతీ దాన్నీ ట్రోల్ చేయాల్సిన అవసరం లేదని సోషల్ మీడియా ద్వారా పోస్ట్ చేశారు.

## వరల్డ్ బాక్సాఫీస్ ని షేక్ చేసేందుకు సిద్ధమా..?

ఈ సినిమాలతో కచ్చితంగా పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ షేక్ చేస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. భారతీయ సినిమా ప్రస్తుతం వరల్డ్ సినిమాకు ధీటుగా మూవీస్ చేస్తుంది. కళ్లు చెదిరే అద్భుతాలు.. విజువల్ గ్రాండియర్ మన దగ్గర చేస్తున్నారు. ఇదివరకు హాలీవుడ్ సినిమాలు చూసి మనం సినిమాలు చేసే వాళ్లం. కానీ ఇప్పుడు అక్కడ వాళు మన ఇండియన్ సినిమాలను.. కథలను రిఫరెన్స్ గా తీసుకుని సినిమాలు చేసే రేంజ్ కి ఎదిగాం. ఇప్పటికే హాలీవుడ్ సినిమాల రేంజ్ కి ఇండియన్ సినిమాలు ప్రభావం చూపిస్తున్నాయి. రాబోతున్న మరికొన్ని క్రేజీ కాంబినేషన్స్ కూడా వరల్డ్ వైడ్ గా సినీ ప్రియులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. - దుల్కర్ 'కాంత' టీజర్ చూశారా? సంథింగ్ స్పెషల్ గా ఉందే! ఈ సినిమాలతో కచ్చితంగా పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ షేక్ చేస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. రాబోతున్న క్రేజీ కాంబినేషన్స్ వాటి మేనియా ఏంటన్నది ఒకసారి చూద్దాం. హాలీవుడ్ కి ధీటుగా.. పాన్ ఇండియాగా వస్తున్న రామాయణ్ సినిమా.. ఈమధ్యనే టీజర్ తో సర్ ప్రైజ్ చేసింది. విజువల్స్ పరంగా హాలీవుడ్ కి ధీటుగా ఈ సినిమా ఉండబోతుందని శాంపిల్ చూస్తేనే అర్థమవుతుంది. నితీష్ తివారి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా సినీ ప్రియుల మనసులు గెలిచేలా ఉంది. - సూపర్ స్టార్ ఇంటికి 25 మంది ఐపీఎస్ ఆఫీసర్లు...! ఇక నెక్ట్ రాజమౌళి మూవీ 29. ఈ సినిమాపై ఉన్న అంచనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆల్రెడీ హాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడ్డ రాజమౌళి ఈ సినిమాను వేరే లెవెల్ లో ప్లాన్ చేస్తున్నాడు. మహేష్, రాజమౌళి కలిసి మొదటిసారి చేస్తున్న ఈ సినిమా సెన్సేషన్ అనిపించుకోవాలని చూస్తుంది.



ఈ మూవీతో జక్కన్న వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ షేక్ చేయాలని చూస్తున్నాడు. పుష్ప తో అదరగొట్టిన అల్లు అర్జున్ నెక్స్ట్ అట్లీతో ఒక అదిరిపోయే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా నిజంగానే హాలీవుడ్ సూపర్ హీరో మూవీస్ లో ఒకటిగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. అట్లీ మాత్రం ఈ సినిమా సినీ లవర్స్ కి మర్చిపోలేని విజువల్ ట్రీట్ ఇవ్వాలని ఫిక్స్ అయ్యాడు. %ూశ్రీంశీ =ఝుం% - వార్2 ఈవెంట్ పై క్లారిటీ ఇచ్చిన మేకర్స్ ఎన్టీఆర్ తో త్రివిక్రం మైథాలజీ ఇక నెక్స్ట్ ఎన్టీఆర్ తో త్రివిక్రం చేస్తున్న మైథాలజీ సినిమా కూడా టాప్ రేంజ్ లో ఉండబోతుంది. ఈ సినిమా విషయంలో త్రివిక్రం ప్లానింగ్ వేరే లెవెల్ లో ఉందట. తన కెరీర్ లో గురూజీ తొలిసారి ఒక భారీ సినిమా చేయబోతున్నారు. ఈ సినిమా కాన్సెప్ట్ మిగతా అంతా కూడా ఎవరి ఊహలకు అందవని అంటున్నారు. సందీప్ వంగ యానిమల్ తర్వాత చేస్తున్న సినిమా స్పిరిట్. ప్రభాస్ లాంటి మాస్ కటౌట్ కి అదే రేంజ్ ఫోర్స్ ఉన్న డైరెక్టర్ దొరికితే ఎలా ఉంటుందో స్పిరిట్ తో తెలుస్తుంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com